ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

భద్రాద్రి

కొత్తగూడెం

మంగళవారం 29 ఆగస్టు 2017

పర్యావరణంపై కేంద్రానికి

నివేదిక అందజేస్తాం

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకా చౌదరి

జిల్లాలో ముగిసిన ఎంపీల బృందం పర్యటన

16



తాళ్లూరుగొమ్ములో వ్యర్థ జలాలను పరిశీలిస్తున్న రేణుకాచౌదరి, స్టాండింగ్ కమిటీ సభ్యులు

ఆక్రమణలపై

చర్యలు తీసుకోండి

- జాయింట్ కలెక్టర్ రాంకిషన్
- గ్రీవెన్స్‌డేలో ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ

3



వినతులు స్వీకరిస్తున్న జేసీ

ఎక్కడి సమస్యలు అక్కడే!

- పంచాయతీ పాలకవర్గాలకు నాలుగేళ్లు పూర్తి
- నిధుల మంజూరులో ప్రభుత్వాల శీతకన్ను
- కుంటుపడుతున్న అభివృద్ధి
- ఉత్సవ విగ్రహాల్లా గ్రామ ప్రథమ పౌరులు
- పాలకుల తీరుపై ప్రజల పెదవి విరుపు

నాలుగేళ్లు నాలుగు క్షణాలుగా గడిచిపోయాయి. ఇంకో ఏడాది మిగిలింది. నిధులు రాలేదు. వచ్చినా ఏ మూలకు సరిపోలేదు. వాటి ఖర్చులోనూ సవాలక్ష ఆంక్షలు.. చెప్పినవాటికే వ్యయీకరించాలని కఠిన నిబంధనలు.. పొంగుతున్న డ్రెయినేజీ.. నీరు రాని కొళాయి.. అంధకారంలో వీధులు.. గోతులమయంగా దారులు.. ఏ గ్రామం చూసినా ఏమున్నది గర్వకారణం.. పేరుకు పోయిన సమస్యలే నిదర్శనం. ప్రభుత్వాల నిర్లక్ష్యమే సజీవ సాక్ష్యం.

11

-ఇల్లెందురూరల్



ఇల్లెందులో అధ్వానంగా రహదారి



సింగరేణిలో

'గుర్తింపు'వేడి

- బొగ్గు బావుల్లో ఎన్నికల సందడి
- బలాబలాల బేరీజులో పార్టీలు
- బాధ్యుల నియామకం పూర్తి
- విజయంపై ఎవరి ధీమా వారిదే

11

జిల్లాకు

జ్వరం!

- వరుస వర్షాలతో పడకేసిన పారిశుధ్య నిర్వహణ
- ప్రబలుతున్న అంటు వ్యాధులు..
- అన్నపురెడ్డిపల్లిలో బాలుడికి డెంగ్యూ లక్షణాలు
- రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు

11



అన్నపురెడ్డిపల్లిలో డెంగ్యూతో బాధపడుతున్న బాలుడు

అశ్వారావుపేట ఆసుపత్రి ఎదుట జ్వరపీడితుల బారులు

ఆర్థిక అవసరాల్లో ఆదుకొనే ఐటీ రిటర్న్స్



బోనకల్: ఆదాయపు పన్ను పరిధిలో తాము లేమని భావించి చాలా మంది రిటర్నులు దాఖలు గురించి పట్టించుకోరు. పలు ఆర్థిక లావాదేవీల్లో ఐటీ రిటర్నుల ఫారం ఉపయోగపడుతున్నందున ఆదాయం పరిమితికి మించి లేకపోయినా రిటర్నులు దాఖలు చేయడమే మం చిది. ఏయే సందర్భాలలో ఐటీ రిటర్నులు ఉపయోగపడతా యో తెలుసుకుందాం.. ఆర్థిక సంస్థల నుంచి రుణం దరఖాస్తు చేసుకున్నప్పుడు, బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు గత మూడేళ్ల ఐటీ రిటర్నుల నకళ్లను అడుగుతారు. దరఖాస్తుదారు చెల్లింపు సామర్థ్యం మీద ఒక అవగాహన కలిగి ఉండేటందుకు గాను గృహ, వాహన, తదితర రుణాలకు రిటర్నులను అడుగుతారు. వీసా ప్రాసెసింగ్ కోసం గత రెండు మూడేళ్ల ఐటీ రిటర్నులను ఫైల్ చేయాల్సి ఉంటుంది. స్థిరాస్తి రిజిస్ట్రేషన్, బీమా, క్రెడిట్ కార్డుల దరఖాస్తు సమయంలో కూడా రిటర్న్ సమర్పించాలి.

అతి ప్రభావంతమైన సంకష్టహర గణపతి వ్రతం



ఖమ్మం సాంస్కృతికం: గణేశుడి వ్రతాలలో అత్యంత ప్రభావవంతమైనదీ, సర్వ సంకటాలను నివారించేదీ సంకష్టహర గణపతి వ్రతం. ఇది సుమారుగా ఏడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తుంది. ఇందుకుగాను మాఘ మాసం, కృష్ణ పక్షం, చతుర్థి తిథి, మంగళవారం, చంద్రోదయ సమయం అన్నీ కలిపి ఏక కాలంలో రావలసి ఉంటుంది. ఎన్నో జన్మల పుణ్యఫలం వల్లనే గాని ఈ వ్రత వివరాలు తెలియడం ఆచరించడం సాధ్యం కావని పురాణాలు చెపుతున్నాయి. గణేశ పురాణం ప్రకారం వినాయకుడి ఉపాసన ప్రాథమికంగా రెండు విధాలుగా ఉంటుంది. 1. వరద గణపతి పూజ, 2. సంకష్టహర గణపతి పూజ, వీటిలో వరద గణపతి పూజ చాలా వరకు అందరికీ తెలిసిందే. అది మనమంతా ఏటా చేసుకునే 'వినాయక చవితి'. అన్ని రకాల వరాలనూ మనకు అనుగ్రహించే ఈ వరద గణపతినే సిద్ధి గణపతి, వరసిద్ధి గణపతి అని కూడా పిలుస్తుంటారు. పూర్తి వ్రతం చేయగలిగినా లేకున్నా కనీసం చంద్రోదయ సమయంలో చంద్రునికి , చతుర్థి తిథికి, గణేశుడికి నమస్కరించి భోజనం చేయాలి. అత్యంత శ్రేయోదాయకమైన ముహూర్తంలో గణేశానుగ్రహం తప్పక కలుగుతుంది.



విద్యార్థి విజ్ఞాన్ మంథన్..

నేషనల్ టాలెంట్ టెస్ట్

- ఆరు నుంచి ఇంటర్ చదివే విద్యార్థులకు అవకాశం
- ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి ప్రశ్నలు
- విజేతలకు ప్రతీ స్థాయిలోనూ మెరిట్ సర్టిఫికెట్లు
- రీసెర్చ్ సెంటర్లను సందర్శించే అవకాశం

విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టడానికి జాతీ య స్థాయిలో పలు సంస్థలు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నాయి. ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్‌మీడియట్ వరకు వివిధ విభాగాల్లో ప్రతిభ చూపడానికి చిన్నారులకు అవకాశం కల్పిస్తున్నాయి. ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు ఇస్తున్నాయి. ఈ విధంగానే విభా (విజ్ఞాన భారతి), డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడానికి ప్రకటన వెలువరించాయి. వివరాలు సంస్థ వెబ్‌సైట్‌లో ఉన్నాయి.

- కొత్తగూడెం అర్బన్

పాఠశాలలే లాగినవ్వాలి..

ప్రభుత్వ, ప్రభుత్వ ఆమోదిత, ఇతర యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలలు తొలుత ప్రిన్సిపాల్ పేరుతో పోర్టల్‌లో లాగిన్డై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. తర్వాత విద్యార్థుల పేర్లను నమోదు చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు నేరుగా లాగిన్ కావడానికి అవకాశం లేదు.

ఆకర్షణీయమైన బహుమతులు

స్కూల్, రీజియన్, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిర్వహించే ప్రతిభ పోటీలో ప్రతీ పరీక్షలోను 100 ప్రశ్నలు 200 మార్కులకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతీ స్థాయిలో మెరిట్ సర్టిఫికెట్లతో పాటు ఆయా ప్రాంతాల్లోని రీసెర్చ్ కేంద్రాలను విజేతలు సందర్శించే అవకాశం ఉంటుంది. నిపుణుల పర్యవేక్షణలో రీసెర్చ్ కేంద్రాల్లోని విభాగాల్లో శాస్త్రవేత్తలతో చర్చాగోష్ఠిలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. రాష్ట్ర, జాతీయ స్థాయి విజేతలకు బంపర్ ఆఫర్ అందుబాటులో ఉంది. నగదు బహుమతులు ఎలాను ఉన్నాయి. వాటితో పాటు నేషనల్ విన్నర్స్‌కు అంతర్జాతీయ పరిశోధన కేంద్రాలను సందర్శించే వీలు కల్పిస్తోంది నిర్వాహక సంస్థ. తమలోని ఐక్యూను పరిశీలించుకోవడానికి ఇదో మంచి అవకాశమని విద్యా నిపుణులు అంటున్నారు.



పేర్లు నమోదు చేసుకోండి: డీఈవో

జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం డీఈవోలు ఎన్‌సీహెచ్. హయగ్రీవాచారి, విజయలక్ష్మీబాయి ఒక ప్రకటనలో తెలిపారు. విభా (విజ్ఞాన భారతి), డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్‌సీ ఈఆర్‌టీ సంయుక్తంగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలు పలికి తీయడం కోసం ఈ పరీక్ష నిర్వహి స్తోన్నట్లు తెలిపారు. పోటీలో ఆరో తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనడానికి అర్హులు. అన్ని భాషల వారు పోటీలో పాల్గొనవచ్చు.

సిలబస్: సైన్స్ అండ్ మేథమేటిక్స్ (10వ తరగతి), విజ్ఞాన శాస్త్ర, భారతీయ శాస్త్రవేత్తలు అందించిన సేవలు, డాక్టర్ హోమీబాబా అండ్, డాక్టర్ విక్రమ్ సారాబాయి జీవితచరిత్ర, లాజిల్, రీజనింగ్, జనరల్ నాలెడ్స్ అనే అంశాలపై ప్రశ్నలుంటాయి.

భాష: మన రీజియన్ పరిధిలో పరీక్ష ఇంగ్లీష్, హిందీ, తెలుగులో రాసుకునే అవకాశం ఉంటుంది.

ఫీజు: ఒక్కొక్క విద్యార్థి రూ. 100లు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి.

రిజిస్ట్రేషన్: ఆన్‌లైన్ డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. వీవీఎం. ఓఆర్‌జీ. ఇన్ (www.vvm.org.in)

రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ: సెప్టెంబర్ 20

పరీక్షల నిర్వాహణ స్టేజీలు.: పాఠశాల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరుగుతాయని ఆసక్తి గల విద్యార్థులు, పాఠశాలలుwww.vvm.org.in అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లను చేయించుకోవాలని, వివరాల కోసం 9247296012 అనే సెల్ నెంబర్‌ను సంప్రదించాలని డీఈవోలు సూచించారు. ప్రతీ స్థాయిలోనూ జవాబు పత్రం నకలు విద్యార్థులకు ఇస్తారు.

ఎడ్‌సెట్ పరీక్ష, ప్రవేశాల్లో మార్పులు

రెండేళ్ల బీఈడీ కోర్సు కోసం ఉత్తర్వుల జారీ

కొత్తగూడెం అర్బన్: ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలు, అడ్మిషన్ విధానంలో మార్పులతోపాటు బీఈడీ కోర్సును రెండేళ్లపాటు పొడిగిస్తూ తెలంగాణ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు (జీవో నెం. 13, ఎల్‌ఆర్ నెం. టీఎస్‌సీహెచ్‌ఈ / సీఈటీ / తేది 09-08-2017, జీవో నెం. 24 తేదీ. 24-08-2017) జారీ చేసింది. గతంలో ఉన్న జీవో 92ను సవ రణలు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏటా మాదిరిగానే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎడ్‌సెట్ బీఈడీ ప్రవేశం కోసం నిర్వహిస్తారు. ఈ కోర్సు కాల పరిమితి రెండేళ్లపాటు ఉంటుంది. బీఈడీ కోర్సును రెండేళ్లుగా మార్చారు. బీఈడీ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కనీస విద్యార్హత నిర్ణయించింది. బీఏ, బీఎస్‌సీ, బీకాం., బీఎస్‌సీ (హోం సైన్స్), డీసీఏ, బీబీఎం, లేక ఇతర మాస్టర్ డిగ్రీలలో కనీసం మార్కులు 50శాతం సాధించాలి. బ్యాచ్‌లర్ ఆఫ్ ఇంజనీరింగ్ లేక టెక్నాలజీలో సైన్స్, గణితం, ప్రత్యేక సబ్జెక్టులు కలిగి ఉండి 55శాతం మార్కులుండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర రిజర్వేషన్‌వ్యక్తులకు 40శాతం మార్కులు ఉండాలి.

మెథడాలజీలో కొన్ని ప్రత్యేకమైన మార్పులు చేశారు. గణితం మెథడాలజీ చేయాల్సిన అభ్యర్థులు బీఏ, బీఎస్‌సీ, బీకాం, గణితం కలిగి ఉండాలి. బీఏ, బీటెక్‌లో గణితం, బీసీఏలో గణితం, ప్రత్యేక సబ్జెక్టులుగా ఉండాలి. ఇంటర్మీడియట్‌లో తప్పనిసరిగా ఎంపీసీ గ్రూపులో ఉత్తీర్ణత సాధించాలి. ఫిజికల్ సైన్స్ మెథడాలజీ చేయాలంటే తప్పనిసరిగా బీఎస్‌సీలో ఫిజిక్స్, కెమిస్ట్రీ పార్ట్ -2 గ్రూప్ కింద పూర్తి చేసి ఉండాలి. బీఈ, బీటెక్, బీసీఏలో ఫిజిక్స్, కెమిస్ట్రీ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించి ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ గ్రూపులో కలిగి ఉండాలి. బయోలాజికల్ సైన్స్‌లో మెథడాలజీ చేయాలంటే బీఎస్‌సీ, బీఎస్‌సీ హోం సైన్స్, బీసీఏలో సైన్స్ గ్రూపు కలిగి ఉండి, ఇంటర్‌లో బైపీసీ ఉండాలి. సోషల్ మెథడాలజీ పూర్తిచేయాలంటే బీఏ, బీకాం, బీబీఎం, బీసీఏలో తప్పనిసరిగా సోషల్ సైన్స్‌లో సబ్జెక్టులు ఉండాలి. ఇంగ్లీషు మెథడాలజీ చేయాలంటే తప్పనిసరిగా బీఏలో ఇంగ్లీషు లిటరేచర్, స్పెషల్ ఇంగ్లీషు, ఎంఏ ఇంగ్లీష్ చేసి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షల్లో కనీసం 38 మార్కులు సాధించి ఉండాలి. అదేవిధంగా ఇతర రిజర్వేషన్ గ్రూపునకు కూడా అదే వర్తిస్తుంది. మైనార్టీ బీఈడీ కాలేజీల్లో ప్రవేశంలో 70శాతం సీట్లు మైనార్టీలకు, 30శాతం సీట్లు నాన్ మైనార్టీలతో భర్తీచేయాల్సి ఉంటుంది.

అమ్మా, నాన్న ప్రోత్సాహంతోనే

ప్రభుత్వ ఉద్యోగం సాధించా

డాక్టర్ ఎస్. సోమరాజు దొర,
వైద్యాధికారి, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఇంటర్వ్యూ Interview

'వైద్యం కోసం వచ్చే వారిని ఆత్మీయంగా పలుకరించి దైర్యం చెప్తే వ్యాధి తగ్గిపోతుంది. వారితో స్నేహంగా మాట్లాడితే చికిత్సకు సహకరిస్తారు. మందులతో పాటు వైద్యుడిపై నమ్మకం రోగికి ఆరోగ్యాన్ని సమకూరుస్తుంది' అంటున్నారు డాక్టర్ ఎస్. సోమరాజు దొర. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ సంగతులు ఆయన మాటల్లో..

- పాల్వంచ టౌన్

● మాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మండలం. సరైన దారి సౌకర్యం కూడ లేని మారుమూల గిరిజనకు గ్రామం పెద్దమిడిసిలేరు. తల్లిదండ్రులు రామారావు, గౌరమ్మలకు చివరి సంతానంగా జూలై 1వ తేదీ 1983న జన్మించా.

● నా ఊరిలోనే 1, 2 తరగతులు చదివా. అనంతరం బెస్ట్ ఎవైలబుల్ స్కీంలో అర్హత సాధించి భద్రాచలంలో ఇంటర్ వరకు చదివా. అనంతరం ఎంబీబీఎస్ ఎంట్రెన్స్‌లో సీటు సాధించి 2001లో కామినేని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ 2007లో పూర్తి చేశాను.

●2009లో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్‌గా ఒక సంవత్సరం ఎదిర పీహెచ్‌సీలో, 2001 వరకు ఉల్వనూరు వైద్యశాలలో పనిచేశా.

● 2014 నుంచి ఉస్మానియా వైద్యకళాశాలలో, 2017 జూలైలో (ఎంఎస్) జనరల్ సర్జరి పూర్తి చేశాను. సర్జన్‌గా తిరిగి పాల్వంచ ఆసుపత్రిలో 2017ఆగస్టు9న విధుల్లో జాయిన్ అయ్యాను.

● మా గ్రామం నుంచి ప్రధాన రహదారి చేరాలంటే బస్సు కోసం సత్యనారాయణ పురం వస్తే 15 కిలోమీటర్లు, చర్ల వెళ్తే 12 కిలోమీటర్లు నడవాల్సిందే. అమ్మా, నాన్నల ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించా.

● అప్పట్లో మావోయిస్టు ప్రాబల్యం ఎక్కువగా ఉండటంతో పోలీస్ నిఘా ఎక్కువగా ఉండేది. హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ చేస్తున్నప్పుడు ఇంటికి వస్తే బస్ దిగి వెళ్తుంటే అప్పటి చర్ల ఎస్ఐ దేవారెడ్డి రెండు, మూడుసార్లు నన్ను పూర్తిగా చెక్ చేసే వారు. స్టేషన్‌కు కూడ రమ్మన్నారు. తర్వాత పూర్తి విషయం తెలిసి నన్ను ఆయన కూడ అభినందించారు.

● జగన్నాధపురం ఉత్తమ వైద్యాధికారిగా రెండుసార్లు ఎంపికై అవార్డులు సాధించా.

భద్రాద్రి రామాలయ
ఉద్యోగికి మెమో జారీ!

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓఉద్యోగికి ఆలయ ఈవో కె. ప్రభాకర శ్రీనివాస్ మెమో జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దేవస్థానంలో అడ్వాన్సుగా తీసుకున్న నగదుకు సకాలంలో వినియోగపత్రం లేదా నగదును తిరిగి ఇవ్వకపోవడంతో పలుమార్లు హెచ్చరించారు. ఆయన తీరులో మార్పు రాకపోవడంతో మెమోను జారీ చేసినట్లు తెలుస్తోంది. దేవస్థానంలో కొంతకాలంగా సుమారు రూ.40లక్షలను వివిధ విభాగాల్లోని ఉద్యోగులు అడ్వాన్సుల రూపంలో తీసుకోగా వారు సకాలంలో ఇందుకు సంబం ధించిన వినియోగపత్రం సమర్పించలేదు. దీంతో ఈవో సంబంధిత ఉద్యోగులకు మెమోలు జారీ చేసిన క్రమంలో ఆ ఉద్యోగులు వాటిని అందజేసినట్లు తెలిసింది. అయితే రామాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగి మాత్రం సరైన రీతిలో స్పందించకపోవడంతో మెమోను జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా రామాలయ దర్శనం నిమిత్తం సోమవారం స్టాండింగ్ కమిటీ సభ్యులు వచ్చిన సమయంలో ఇద్దరు ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించకపోవడంతో ఈవో మందలించినట్లు సమాచారం.

తాలిపేరు, కిన్నెరసానికి పోటెత్తిన వరద

చర్ల: అల్పపీడన ద్రోణి కారణంగా ఛత్తీస్‌గఢ్, చర్ల మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టులోకి భారీ గా వరదనీరు వస్తోంది. అప్రమత్తం అయిన అధికారులు సోమవారం ఉదయం ప్రాజెక్టు 25 గేట్లలో 10 గేట్లు ఎత్తి 27,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. వీటిలో నాలుగు గేట్లు పూర్తిగా ఎత్తగా, ఆరు గేట్లు మూడు అడుగుల మేర ఎత్తారు. ద్రోణి కారణంగా మూడు రోజులుగా ఛత్తీస్‌గఢ్, చర్ల మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చర్ల మండలంలోని రొటింత వాగు, జెర్రిపోతుల వాగు, ఛత్తీస్‌గఢ్‌లోని చింత వాగు, గలగం, నంబి, ఇతర వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అలాగే వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆ నీరు అంతా తాలిపేరు ప్రాజెక్టులోకి వస్తుండంతో నీటి మట్టం గణనీయంగా పెరుగుతోంది. ప్రాజెక్టు వద్ద పరిస్థితిని సమీక్షించి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటి మట్టం72.00 మీటర్లు ఉంది. ఇన్‌ఫ్లో 25 వేల క్యూసెక్కులుగా ఉంది.



తాలిపేరు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

407అడుగులకు చేరిన కిన్నెరసాని

పాల్వంచ రూరల్: ఎడతెరపిని వర్షాలతో కిన్నెరసాని జలాశయానికి వరద పోటెత్తింది. సోమవారం కిన్నెరసాని పూర్తి నీటిమట్టం 407అడుగులకు నీరు చేరింది. ఓ గేటు ఎత్తి ఐదువేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల గ్రామ ప్రజలకు ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. ఎగువ ప్రాంతంలోని పాకాల, మహబూబాబాద్, గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో విస్తారంగా వర్షాలు కు రవడంతో నీరు కిన్నెరసానికి భారీగా చేరుతుంది. అసలు సామర్థ్యానికి మించి నీరు చేరుతుండటంతో అధికారులు గేట్లు ఎత్తే అవకాశం ఉందని ప్రజలు గ్రామాల మధ్య వాగులు దాటవద్దని హెచ్చరించారు.

ఆక్రమణలపై
చర్య తీసుకోండి
జాయింట్ కలెక్టర్ రాంకిషన్

ఆంధ్రజ్యోతి,కొత్తగూడెం: ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే సహించేది లేదని వారిపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఎం.రాంకిషన్ హెచ్చరించారు. సోమవారం గ్రీవెన్స్‌డేలో పలు దరఖాస్తులను స్వీకరించారు. ఉన్నతాధికారులు ముందస్తు అనుమతి లేకుండ గ్రీవెన్స్‌డేకు గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు తీసుకుంటామని జేసీ హెచ్చరించారు. గ్రీవెన్స్‌డేకు జిల్లా అధికారులు మాత్రమే పాల్గొనాలని, ముందస్తు అనుమతి లేనిదే జిల్లా కార్య స్థానం విడిచి వెళ్లరాదన్నారు. ఈ కార్య క్రమంలో డీఆర్‌వో కిరణ్‌కుమార్,ఆర్డీవో రవీంద్రనాథ్, డీఆర్‌డీవె జగత్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



దరఖాస్తులను అందుకుంటున్న జేసీ

సతీష్ ఆచూకీ తెలపాలి

- బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన
- 20రోజులుగా కనిపించకుండా పోయిన గిరిజన యువకుడు
- అదృశ్యంపై అనుమానాలెన్నో...?



ములకలపల్లిలో రాస్తారోకో చేస్తున్న దృశ్యం



సంగెం సతీష్ (ఫైల్)

ములకలపల్లి: పని పేరుతో కొందరు వ్యక్తులు తమ కొడుకును తీసుకెళ్లి 20 రోజులు గడుస్తున్నా జాడ చెప్పడంలేదని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. తమ కొడుకును చూపాలని డిమాండ్ చేస్తూ గిరిజన కుటుంబం సోమవారం ములకలపల్లి బస్టాండ్‌సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ములకలపల్లి మండల కేంద్రంలోని చర్చి ఏరియాకు చెందిన సంగెం జానకమ్మ, పాపారావుల కొడుకు సతీష్ (25)ను ఈనెల ఏడున ఇదే పంచాయతీలోని రాజుపేటకు చెందిన బండారు రవి, తిరుపతయ్య కూలీ పని కోసం అంటూ బైక్‌పై ఎక్కించుకు వెళ్లారు. ఆ తర్వాత రెండు రోజులైనా సతీష్ ఇంటికి రాకపోవడంతో జానకమ్మ రాజుపేటలోని తిరుపతమ్మ ఇంటికెళ్లి కొడుకు ఎక్కడని నిలదీసింది. కూలీ పని నిమిత్తం మహారాష్ట్రలోని సోలాపూర్‌కు పంపామని వారంలో ఇంటికి తిరిగి వస్తాడని సర్దిచెప్పారు. ఇది జరిగి 15 రోజులు గడుస్తున్నా కొడుకు ఇంటికి రాకపోవడంతో తిరిగి మరోసారి రాజుపేటకు వెళ్లి వారిని నిలదీసింది. సతీష్ పని చేసే చోట నుంచి కనిపించకుండా ఎటో వెళ్లాడని, ఈవిషయంలో తమకు సంబం ధం లేదంటూ తిరుపతయ్య బుకాయిం చటంతో బాధితురాలు కన్నీటి పర్యంతమైంది. ఈ నెల 24న పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఐదు రోజులు గడిచినా పోలీసులు పట్టించు కోకపోవడంతో రోడ్డెక్కినట్టు జానకమ్మ పేర్కొన్నారు.

ఐసీడీఎస్‌కు అనాథ బాలిక అప్పగింత

అశ్వారావుపేట: దమ్మపేట మండలానికి చెందిన ఓ బాలిక(15)ను అశ్వారావుపేట పోలీసులు సోమవారం ఐసీడీఎస్ సీడీపీవో అన్నపూర్ణకు అప్పగించారు. దమ్మపేట మండలానికి చెందిన ఆమె అదే మండలం, లంకాలపల్లికి చెందిన పొట్టా వీరభద్రం వివాహం చేసుకుంటానని చెప్పి, తిండిపెట్టకుండా 20రోజులబట్టి కొట్టి హింసించాడని, సోమవారం తనను మందలపల్లిలోని ఆటో ఎక్కిం చి పంపాడని ఆవేదన వ్యక్తం చేసింది. మందలపల్లి నుంచి అశ్వారావుపేటకు చేరుకున్న ఆమె కొందరి సహాయంతో పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. ఆమె సరైన రీతిలో సమాచారం ఇవ్వకపోవడంతో ఐసీడీఎస్ అధికారులకు సంరక్షణ నిమిత్తం అప్పగించినట్టు ఏఎస్ఐ శంకర్రావు తెలిపారు.

అన్నపురెడ్డిపల్లిలో వైద్యశిబిరం



అన్నపురెడ్డిపల్లిలో రోగులను పరిక్షిస్తున్న వైద్యశిబ్బంది

అన్నపురెడ్డిపల్లి: మండలకేంద్రమైన అన్నపురెడ్డిపల్లిలో సోమవారం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'వణుకుతున్న అన్నపురెడ్డిపల్లి' అనే కథనానికి యర్రగుంట ప్రాథమిన కేంద్రం వైద్యసిబ్బంది స్పందించారు. ఐడీఎస్‌పీ వైద్యాధికారి రమేష్, డాక్టర్ శ్రీస్వాతి ఏఎన్‌ఎంలు ఈ శిబిరంలో పాల్గొని రోగులకు మెరుగైన చికిత్సనందించారు. గ్రామంలో డెంగ్యూతో బాధపడుతున్న బాలుడు శశిధర్‌ను పరిక్షించారు. స్థానిక పంచాయతి కార్యలయంలో ఎర్పాటు చేసిన ఈ వైద్యశిబిరంలో రోగులకు మందులు పంపిణీ చేశారు. తీవ్రజ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమునాలను సేకరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచించారు.

పైసల వసూల్‌పై
విచారణకు ఆదేశం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దుమ్ముగూడెం: 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన పైసల వసూల్ కథనానికి ఆర్డీఓ శివనారాయణరెడ్డి విచారణకు ఆదేశించారు. ఈ విషయాన్ని తహసీల్దార్ లక్ష్మణ్‌సింగ్ ధ్రువీకరించారు. సాదాబైనామా, మ్యుటేషన్ పనుల పేరిట తూరుబాక గ్రామరెవిన్యూ అధికారి రమేష్ రూ.50వేలకు పైగా తమ వద్ద ముడుపులు వసూలు చేశారని సింగారం గిరిజనులు కొందరు ఆంధ్రజ్యోతి విలేకరి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. దీనిపై విచారణ జరిపిం చాలని సర్పంచి వర్సా తిరు పతమ్మ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆర్ఐ ఆనంద్‌ను విచారణకు నియమించామని, ఈనెల 29న గ్రామంలో విచారణ జరుపుతామని తహసీల్దార్ తెలిపారు. వీఆర్‌వో రమేష్ నుంచి వివరాలను సేకరిస్తామని తెలిపారు. న్యాయం జరగనిపక్షంలో ధర్నాలకు దిగుతామని సింగారం బాధితలు హెచ్చరించారు.

నేటినుంచి మునిసిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె

మణుగూరు: జీవో 14 ప్రకారం జీతాలను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులు మంగళవారంనుంచి రెండు రోజుల టోకెన్ సమ్మెకు దిగనున్నారు. సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బండి రాజేష్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన కాంట్రాక్టు కార్మికల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వీపర్‌కు రూ.14 వేలు, డ్రైవర్లకు రూ.15 వేలు, ఆఫీస్ సిబ్బందికి రూ.17,500 చెల్లించాలని డిమాండ్ చేశారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — ఆనందోబ్రహ్మ
- సీతారామ — అర్జున్‌రెడ్డి

మణుగూరు మండల అధికారుల సమాచారం

తహసీల్దార్	9849 906092
ఎంపీడీవో	9440 906948
ఎంఈవో	9440 890114
వ్యవసాయాధికారి	7288 894259
డీఎస్పీ	9440 795326
సీఐ	9440 795327
ఎక్సైజ్ సీఐ	9440 902685
విద్యుత్ ఏడీఈ	9440 811536
విద్యుత్ ఏఈ	9440 811555
ఇరిగేషన్ ఏఈ	9701 362564
పీఆర్ ఏఈ	9492 960748
టెలికం ఏఈ	9440 326999
వైద్యాధికారి	9550 791319
పశువైద్యాధికారి	9866 341589
ఆర్టీసీ డీఎం	7382 825963
ఐకేపీ ఏపీఎం	9704 789728

టీఆర్ఎస్ బలోపేతానికి శ్రమించాలి

● కార్యకర్తలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపు

మణుగూరు: టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ.. పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక పద్మశాలి భవన్‌లో జరిగిన టీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతున్న కేసీఆర్ వంటి ముఖ్య మంత్రి తెలంగాణకు దొరకడం అదృష్టమన్నారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యం బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజేష్, శ్రీను, ప్రసాద్, విజయనిర్మల, కుర్రి నాగేశ్వరరావు, జోగా సారయ్య, వలసాల వెంకటరామారావు, టిబిజికేఎస్ నాయకులు జీవీ, కత్తి రాము, బుర్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

అశ్వాపురం: నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం అన్నారు. మండల పరిధిలోని నెల్లిపాక బంజర, మల్లెలమడుగు జడ్పీ హైస్కూల్లో ఇటీవల నిర్మించిన వంటషెడ్‌లను సోమవారం ఆయన ప్రారంభించారు. నెల్లిపాక జడ్పీ హైస్కూల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు తోకల లత, ఎంపీడీవో శ్రీదేవి, ఏంఈవో రమణ, నెల్లిపాక మల్లెమడుగు సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, మలీశ్వరి, ఈజీఎస్ ఏపీవో దీప్తి, వెలుగు ఏపీఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

పీవీ కాలనీలో స్వచ్ఛపక్వాడా

● పాల్గొన్న పర్సనల్ మేనేజర్

మణుగూరు: స్వచ్ఛ పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని పీవీ కాలనీలో సోమవారం చెత్తచెదారాన్ని తొలగించడంతో పాటు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం ఆల్గొని.. చెత్తఉ తొలగించే పనుల్లో పాలు పంచుకోవడంతో పాటు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్, హరితహారం కార్యక్రమాల్లో అందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చన్నారు. అనంతరం ఈ ప్రాంత వాసులకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్యావరణ అధికారి నాగేశ్వరరావు, ఫారెస్టు అధికారులు నవీన్, అఇకారులు ఉషశ్రీ, సింగు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, కుటుంబరావు, జాన్‌వెస్లీ, రమణ, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ రాయుడు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

రేపు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

మణుగూరు రూరల్: మణుగూరు స్త్రీశక్తి భవనం ఆవరణలో బుధవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై 11వ సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పురుషోత్తం తెలిపారు. పనుల వివరాలను ప్రజలందరి సమక్షంలో వివరించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఉపాధి కూలీలు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఉపాధి సిబ్బంది హాజరు కావాలని ఆయన కోరారు.

మాదిగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగేశ్వరరావు

అశ్వాపురం: మాదిగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా అశ్వాపురం మండలం అణుశక్తి నగర్‌కు చెందిన గద్దల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి సోమవారం నియామక పత్రం అందజేశారు. కాగా తనపై నమ్మకంతో తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రవికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం



మణుగూరులో ఊరేగింపు దృశ్యం



పినపాకలో అన్నదానం..

మణుగూరు: మణుగూరులో సోమవారం గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో కొన్ని మండపాల్లో మూడు రాత్రులు పూజలందుకున్న వినాయక విగ్రహాలకు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. అయిదవ రోజు మంగళవారం కావడంతో సోమవారమే నిమజ్జనానికి గోదావరికి తరలించారు. నిమజ్జన కార్యక్రమాల్లో యువత ఉత్సాహగా పాల్గొన్నారు.

మండపాల వద్ద అన్నదానాలు

పినపాక: వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా పలు గ్రామాల్లో మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని సీతంపేట, ఏడూళ్లబయ్యారం, జానంపేట, తదితర గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సీతంపేటలో అన్నదాన కార్యక్రమాన్ని ఏడూళ్లబయ్యారం ఎస్ఐ రతీష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాము, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, కొండేరు నాగభూషణం, కృష్ణమూర్తి, శంకరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నానరు.

వారసత్వ మార్పిడిని సద్వినియోగం చేసుకోవాలి

● తహసీల్దారు యూసఫ్ షరీఫ్

పినపాక: వారసత్వ భూమల మార్పిడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పినపాక తహసీల్దారు యూసఫ్ షరీఫ్ అన్నారు. మండలంలోని ఏడూళ్లబయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవా రం వారసత్వ మార్పిడిపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడారు. భూముల సమగ్ర సర్వేకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, వారసత్వ మార్పిడి వల్ల కొన్ని భూ వివాదాలు తగ్గుతాయని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులు అందజేసిన దరకాస్తులను తహసీల్దారు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాగబోయిన చందర్‌రావు, ఆరై వీర్రాజు, వీఆర్‌వో నర్సింహారావు పాల్గొన్నారు.

'శాస్త్రీయ విద్యకోసం ఉద్యమించాలి'

మణుగూరు రూరల్: శాస్త్రీయ విద్యా సాధనకు విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరు ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మత విద్వేసాలను రెచ్చగొట్టే విధంగా అనేక అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చబోతోందన్నారు. దీనిని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. సమావేశంలో మన్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు మేకలపాలు

మణుగూరు రూరల్: ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం మొక్కలు మేకలకు మేతగా మారా యి. మునిసిపాలిటీ పరిధిలోని టీటీడీపీ సెంటర్ డివైడర్‌ల మధ్యలో మున్సిపల్ కమిషనర్ గత నాలుగు రోజుల క్రితం స్వయంగా నాటిన మొక్కలను సోమవారం మేకలు కడుపునిడా ఆరగించాయి. డివైడర్ల మధ్య అందంగా ఉంటాయని కమిషనర్ ప్రత్యేకంగా 200 మొక్కలను తెప్పించారు. వీటికి ట్రీగార్డ్‌లను ఏర్పాటు చేయకపోవడంతో ఇలా మేకలకు మేతగా మారుతున్నాయి.



మొక్కను ఆరగిస్తున్న మేకలు

ఆరోపణలు మానుకోవాలి: టీఆర్ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

మణుగూరు: మునిసిపాలిటీ ప్రజలకు తాగునీరు అందించడంలో ఎమ్మెల్యే పాయం చర్యలు చేపట్టడం లేదని కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలు సత్యదూరమని, అటువంటి ఆరోపణలు మానుకోవాలని టీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావులు అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు నిధులు మంజూరైనా.. రాష్ట్ర విభజన క్రమంలో అన్ని పథకాలు పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ఈ తర్వాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ.. గోదావరి వరద మూలంగా ఇన్‌టెక్ వెల్ నిర్మాణ పనులు నిలిచిపోయన విషయం అందరికీ తెలుసన్నారు. అధికారులను, కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారని.. త్వరలో మున్సిపాలిటీ ప్రజలందరికీ తాగు నీరు అందుతుందన్నారు. సమావేశంలో నాయకులు మాదాడి రాజేష్, నాగకృష్ణ, తిరుమలేష్, అబ్దుల్లా, జోగా సారయ్య, దుస్సా సమ్మయ్య, రాబిన్‌కుమార్ పాల్గొన్నారు.

అమర వీరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి ఐలయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

మణుగూరు: అమర వీరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజా పోరాటాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట ఘటనకు 17 ఏళ్లు నిండాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను పెద్దఎత్తున సమీకరించి స్ఫూర్తిదాయకమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు అన్నవరపు కనకయ్య, నాగేశ్వరరావు, రాజేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చీరలు కాదు.. నిధులివ్వాలి: ఐద్వా

దుమ్ముగూడెం: బతుకమ్మ ఉత్సవాల పేరిట చీరల పంపిణీ చేస్తామంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రేణుక సోమవారం డిమాండ్ చేశారు. ఆర్భాటపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని హితవు పలికారు. మహిళపై జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ములకపాడులో జరిగిన సమావేశంలో సీతమ్మ, నాగమణి, రాధ, సుశీల, భద్రమ్మ, సుశీల పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	:7680026361
ఎంపీడీఓ	:9440906956
ఎస్ఐ	:9440795307
ఎంఈఓ	:9912170410
రేంజిఅధికారి	:9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	:9440811554
మండల ఏఓ	:7288894265
పీఆర్ జేఈ	:9440564966
ఈఓఆర్డీ	:9492091891
ఎక్సైజు సీఐ	:9440902683
వెటర్నరీ వైద్యుడు	:9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	:9989027131
నరసాపురం పీహెచ్‌సీ	:8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	:9963300896
తాలిపేరు డీఈ	:7075238444
ఇరిగేషన్ ఏఈ	:9100040649
టెలికాం ఏఈ	:9441558855

మట్టి గణపయ్యకు ప్రత్యేక పూజలు

భద్రాచలంలో ద్వాదశ జ్యోతిర్లాంగాల అలంకరణ ● మట్టి విగ్రహాలనే పూజించాలని పిలుపు



సారపాకలో పూజలందుకుంటున్న మట్టి గణపయ్య



భద్రాచలంలో పూజలు నిర్వహిస్తున్నదృశ్యం

సారపాక: పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో మట్టితో తయారు చేసిన మట్టి గణపయ్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సారపాక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆరడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కోల్‌కతా నుంచి ప్రత్యేకంగా ఇక్కడకు రప్పించి మట్టితో గణేష్ విగ్రహాన్ని తయారు చేయించారు. అందరికంటే భిన్నంగా ఉండాలనే ఉద్దేశంతో తొలిసారిగా సారపాక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రజలు నిర్వహిస్తున్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

మోరంపల్లిబంజరలో.. మోరంపల్లిబంజర గ్రామంలో కొలువు దీరిన మూడు అడుగుల మట్టి గణనాధునికి భక్తులు పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వలన నదులు, చెరువులు కలుషితం అవుతున్నాయని అన్నారు. గ్రామంలోని యువకుల సహాయంతో ఈ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసామని వచ్చే ఏడాది యువతలో మరింత మార్పే లక్ష్యంగా ముందుకు పోతున్నామని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శంకర్, సూర్యనారాయణ, తేజలు.

ద్వాదశ జ్యోతిర్లాంగాల అలంకరణ

భద్రాచలం: భద్రాచలంలోని ఇందిరా మార్కెట్లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం ద్వాదశ జ్యోతిర్లాంగల అలంకరణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను పురోహితులు కాకరాల సుబ్రమణ్య శర్మ నిర్వహించారు. ఇదే సమయంలో మహిళా భక్తులు లలితా సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాద వినియోగం నిర్వహించారు. మంగళవారం కాణిపాక వినాయక అలంకరణ ఉంటుందని కమిటీసభ్యులు రేపాక రాంబాబు, కొంజర్ల రమణ, కంచర్ల సరోజని తెలిపారు.

ఉల్లాసంగా నిమజ్జనం వేడుకలు

దుమ్ముగూడెం: మండలంలోని కేరేగుబల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నతపాఠశాలలో ప్రతిష్ఠించిన గణనాధుడిని సోమవారం దుమ్ముగూడెం గోదావరి నదీ తీరంలో నిమజ్జనం చేశారు. ట్రాక్టరుపై ఊరేగింపు సందర్భంగా విద్యార్ధినుల నృత్యాలు అందరినీ అలరించాయి. అలాగే పర్ణశాల గోదావరీ తీరంలో సైతం విగ్రహాలను కొందరు నిమజ్జనం చేశారు.

ఎనిమిదో రోజుకు చేరిన స్వయంపాలన దీక్షలు

భద్రాచలంటౌన్: ఐటీడీఏ ఎదుట జీవీఎస్పీ, జీఎస్పీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం ఎనిమిదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసిలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటూ పోతే వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పుట్టగతులుండవన్నారు. మాతృ సంస్తే మోసం చేస్తుంటే స్వయం పాలన దిశగా ఐటీడీఏ చొరవ తీసుకోవాలని అన్నారు. జీవోనెం. 54 రద్దు చేసి యథావిధిగా ఎస్ఎంహెచ్ స్వయం పాలన కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో దుర్గ, భవాని, బూటూరి ప్రమీల, కుర్సం సులోచన, సరియం శ్రీలత, శ్రీదేవి పాల్గొన్నారు.

'గిరిజనులకు న్యాయం చేయాలి'

దుమ్ముగూడెం: తూరుబాక వీఆర్‌వో చేతిలో ఆర్థికంగా మోసపోయిన అమాయక సింగారం గిరిజనులకు న్యాయం చేయాలని ఆదివాసీ సంక్షేమపరిషత్ జిల్లా అధ్యక్షుడు సోయం కామరాజు సోమవారం డిమాండ్ చేశారు. వెంటనే న్యాయవిచారణ జరిపించి వీఆర్‌వోను సస్పెండ్ చేయాలని కోరారు. కొందరు రాజకీయ నాయకులు విషయం మరుగున పడేలా ప్రయత్నిస్తుండడం తగదన్నారు. న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు. అచ్యుతాపురంలో సోమవారం జరిగిన సమావేశంలో నాయకులు రవి, బాబూరావు, మల్లూరు, కన్నయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

భద్రాద్రి అభివృద్ధికి ఐటీసీ నిధులు కేటాయించాలి

● పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరికి కాంగ్రెస్ వినతి



వినతిపత్రం అందజేస్తున్నదృశ్యం

భద్రాచలం: భద్రాద్రి అభివృద్ధికి ఐటీసీ నిధుల కేటాయించాలని కోరుతూ పార్లమెంటు స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాండ్ర రమణ, సరెళ్ల నరేష్, దేగల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు పీకిన 14 మందిపై కేసు

కరకగూడెం: హరితహారంలో నాటిన మొక్కలను పీకిన 14 మంది వలస ఆదివాసీలు, వారిని ప్రోత్సహించిన సీపీఎం మండల కార్యదర్శి సాంబశివరావుపై సోమవారం కేసు నమోదు చేసినట్లు కరకగూడెం ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. గత నెలలో రేగళ్లపంచాయతీ పరిధిలో ఫారెస్టు అధికారులు హరితహారం మొక్కలను నాటితే వలస ఆదివాసీలు ఆ మొక్కలను పీకారని వారిపై ఫారెస్టు అధికారులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. విచారణ జరిపి మొక్కలను పీకిన కణితి రాము, రమేష్, ఉంగయ్య, రాజు, శ్రీను, దేవన్న, సురేష్, ఉంగన్న, జోగయ్య, అడమయ్య, కుంజా సురేష్, దేవయపై కేసు నమోదు చేశామన్నారు. వారిని ప్రోత్సహించిన సీపీఎం మండల కార్యదర్శి సాంబశివరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వలస ఆదివాసీలపై కేసులు ఎత్తివేయాలి

● సీపీఎం మండల కార్యదర్శి సాంబశివరావు

కరకగూడెం: మండల పరిధిలోని రేగళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీలు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శిపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని సీపీఎం, మండల కార్యదర్శి సత్తుపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. సోమవారం కరకగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ గిరిజనులు గత 20 సంవత్సరాల నుంచి అడవిని సాగు చేసుకొని పంట పండించుకుంటుంటే ఫారెస్టు అధికారలు హరితహారం పేరుతో గిరిజనుల సాగు చేసుకుంటున్న భూమిని లాక్కొని దౌర్జన్యంగా కేసులు పెడుతన్నారని ఆరోపించారు. గతంలో 16 మంది మీద కేసు పెట్టినారని, మహిళలను కొట్టి చిత్రహింసలు పెట్టి వారిపైనా కేసు పెట్టారని సోమవారం అదే గ్రామంలో ఉన్న గిరిజనులపై ఫారెస్టు అధికారలు, పోలసులు కేసులు పెట్టి భయ బ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కొమరం కాంతారావు, బిలపాటి శంకర్, మడివి లక్ష్మయ్య, వెంకటేస్, చర్పా సత్యం పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీసు రూల్స్ వర్తింపజేయాలని ధర్నా



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ ఉపాధ్యాయులు

భద్రాచలంటౌన్: ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భద్రాచలంలో ఐటీడీఏ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఐటీడీఏకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు మాట్లాడుతూ.. ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ వర్తింపజేయాలన్నారు. జీవో నెం.515ను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగులుగా 1976 నుంచి ఐటీడీఏ ఉపాధ్యాయులు చెలామణి అవుతున్నారన్నారు. 1998 నుంచి 2005 వరకు ఏకీకృత సర్వీసు రూల్స్ అమలైనప్పటికీ ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఆ ఫలాలు దక్కకుండా గిరిజనేతర ఉపాధ్యాయ సంఘాలు అడ్డుకున్నాయని విమర్శించారు. ఏజెన్సీలో జీవో నెం.3కు విఘాతం కలగకుండా సర్వీసు రూల్స్ రూపొందించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని డీటీడీవో రామ్మూర్తికి అందజేశారు. కార్యక్రమంలో ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్సం అంజయ్య, ఉపాధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు సోయం శ్రీనివాసరావు, కుంజా కృష్ణ, సోయం రవి, అగ్గి రవి, ఏటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెండబోయిన జయబాబు, నాయకులు కుర్సం రమేష్‌బాబు, సున్నం నాగేశ్వరారవు, కొర్రి వెంకటేష్, చాపల రమేష్, కుంజా శ్రీనివాస్, మోకాళ్ల రామచంద్రు, పర్శిక నాగేశ్వరరావు, పాయం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



మాట్లాడుతున్న సాబీర్‌పాషా

సారపాక: ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా పిలుపునిచ్చారు సోమవారం సారపాకలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతునా యని తిప్పి కొట్టేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పేరాల శ్రీనివా సరావు, అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, పుల్లారెడ్డి, వాసిరెడ్డి మహేంద్ర, ముత్యాల విశ్వ నాధం, సప్కా నాగేశ్వరరావు, కేసుపాక నర్సింహారావు, మువ్వా వెంకటేశ్వరరావు, పాండవుల బిక్షం పాల్గొన్నారు.

31న ఇంటర్వ్యూలు

దుమ్ముగూడెం: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 31న ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమాదేవి సోమవారం తెలిపారు. కులం, ఆదాయం, ఆధార్‌కార్డులతోపాటు ఇతర సర్టిఫికెట్లతో అభ్యర్థులు హాజరుకావాలని కోరారు.

క్రీడా దుస్తుల అందజేత

దుమ్ముగూడెం: మండలంలోని కేరేగుబల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నతపాఠశాల విద్యార్థినులకు రూ.18వేల విలువగల క్రీడా దుస్తులను సోమవారం అందజేశారు. తనతోపాటు పాఠశాలలో బోధన, బోధనే తర సిబ్బంది ఆర్థికసాయంతో దుస్తుల వితరణ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ చంద్రకళ సోమవారం విలేకరులకు తెలిపారు.

దూసుకొచ్చిన మృత్యువు

మేకలమందపై దూసుకెళ్లిన లారీ

ఒకరి మృతి,మరొకరికి తీవ్రగాయాలు

15మేకలు మృత్యువాత



వెంకన్నమృతదేహం

ములకలపల్లి: అతివేగంగా వచ్చిన లారీ మేకల మందపై దూసుకెళ్లటంతో ఒకరు మృతిచెందగా, జీవాలు మృత్యువాతపడ్డాయి. మరోవ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ఘటన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో సోమవారం రాత్రి జరిగింది. మండలంలోని పూసుగూడేనికి చెందిన ఓ యజమాని మేకలను, గొర్రెలను మేపటానికి పాలేర్లు అడివికి తోలుకెళ్లారు. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జీవాలకు ఇర్పా వెంకన్న(48), బానోతు కుమార్ తిరిగి ఇంటికి తోలుకువస్తున్నారు. ఇదే సమయంలో మాధారం, కొమ్ముగూడెం గ్రామాల మధ్యన గల ఈదుల వాగు సమీపంలో ములకలపల్లి వైపు నుంచి పాల్వంచకు వెళుతున్న లారీ జీవాల మీదకు దూసుకువచ్చింది. ఈ ఘటనలో వెంకన్న(48) అక్కడిక్కడే మృతిచెందాడు. మరో 15జీవాలు మృత్యువాతకు గురయ్యాయి. ప్రమాదంలో బానోతు కుమార్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. ఇర్పా వెంకన్నది ఏన్కూరు మండలం తిమ్మారావుపేట శివారు రాజలింగాల. ఇతను కొంతకాలంగా పాలేరుగా ఉంటున్నాడు. బానోతు కుమార్‌ది ములకలపల్లి మండలం పూసుగూడెం పంచాయతీలోని వడ్డురామవరం. ములకలపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

నేషనల్ సౌత్‌జోన్ సెపక్‌తక్రాకు తరంగిణి



పాల్వంచ టౌన్: విజయవాడలో ఈనెల 28 నుంచి 30వతేదీ వరకు జరగనున్న ఐదోనేషనల్ సౌత్‌జోన్ సెపక్‌తక్రా పోటీల్లో అన్నం తరంగిణి పాల్గొంటుందని తండ్రి వెంకటేశ్వర్లు సోమవారం విలేకరులకు తెలిపారు. పాల్వంచకు చెందిన ఆమె పలు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలను సాధించటం తెలిసిందే. తెలంగాణ మహిళా జట్టు ఈ పోటీల్లో కూడ తప్పక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రాణం ఖరీదు రెండు లక్షలు!

- **ఇంజక్షన్ వికటించి మహిళమృతి**
- **ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన**
- **రూ.రెండు లక్షల పరిహారం చెల్లించిన వైద్యుడు**



ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న బంధువులు, విజయ మృతదేహం

కారేపల్లి: ప్రాణాలు నిలబెట్టుకోవాలని ఓ మహిళల ఆస్పత్రికి వచ్చింది. అక్కడి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయింది. బంధువుల ఆందోళనతో ఆస్పత్రి సిబ్బంది రూ.రెండులక్షలు చెల్లించటంతో వ్యవహారం సద్దుమణిగింది. ఈ విషాద సంఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల పరిధి లోనే పోలంపల్లి(దుబ్బతండ)కు చెందిన భూక్య విజయ(38) కొంతకాలంగా డయోబైటిక్ వ్యాధి, పక్షవాతంతో బాధపడుతోంది. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఆస్పత్రికి వచ్చింది. పరీక్షలు నిర్వహించిన వైదుడు ఇంజక్షన్ రాశారు. నర్సు సోడె వెంకట రమణ ఇంజక్షన్ చేసిన కొంతసేపటికే ఆమె కుప్పకూలిపోయి మృతి చెందింది. విజయ మృతి చెందిన వార్త తెలుసుకున్న బంధువులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు తరలివచ్చారు. ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఆప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలు విజయ భర్త అనార్యోగంతో ఐదు సంవత్సారాల క్రితం మృతి చెందారని, ప్రస్తుతం విజయ కూడా మృతి చెందటంతో ఇద్దరు కొడుకులు,కూతురు అనాథలుగా మిగి లారని బంధువులు విలపించారు. పోలంపల్లి, ఉసిరికాయలపల్లి సర్పంచ్‌లుదారవత్ భద్రు నాయక్, బన్సీలాల్ డాక్టర్ రాఘవులు తో మాట్లాడి కుటుంబానికి రూ.రెండు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్ మేరకు చెల్లించేందుకు వైద్యుడు అంగీకరించడంతో వ్యవహారం సద్దుమణిగింది

వైద్యం చేయలేదు

● **డాక్టర్ రాఘవులు**

విజయకు మేం ఎలాంటి వైద్యపరీక్షలు చేయలేదు. ఇల్లెందు నుంచి ఆమె తెచ్చుకున్న ఇంజక్షన్లను నర్స్ తెలియకుండా చేశారు. మృతురాలి పిల్లలు అనాథలుగా చూడకూడదనే మానవతా దృక్పథంతో పరిహారం అందజేశాం.

డెంగ్యూగుప్పిట నాగులవంచ

ఇప్పటికే 26మందికి వ్యాధినిర్ధారణ

డెంగ్యూతో ఓ మహిళ మృతి

ఖమ్మం,హైదరాబాద్‌లలో చికిత్స



మురికి కాల్వలలో నిలిచిన నీరు,



డెంగ్యూతో మృతి చెందిన చిలకమ్మ (ఫైల్)

చింతకాని: ఖమ్మం జిల్లా నాగులవంచ గ్రామాన్ని డెంగ్యూ జ్వరం వణికిస్తోంది. 15రోజులుగా ప్రజలు జ్వరాలతో అల్లాడిపోతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా జ్వరపీడుతులే. అపరిశుభ్రత కారణంగానే గ్రామంలో జ్వరాలు విజృభిస్తున్నాయని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఒక్కో ఇంటిలో ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున మంచాన పడుతున్నారు. జ్వరపీడుతులు ఖమ్మం,హైదరాబాద్ లాంటి పట్టణాలలో చికిత్స పొందుతున్నాయి. చికిత్స నిమీత్తం ఆసుపత్రులలో రూ.30నుంచి 40వేల వరకు ఖర్చు అవుతుందని రోగులు వాపోతున్నారు. గ్రామంలో రోజురోజుకు డెంగ్యూ బాధితుల తీవ్రత పెరుగుతుండడంతో పదుల సంఖ్యలో డెంగ్యూ బాధితులు ఉండగా విషజ్వరాలు భారిన పడ్డ రోగులు 200మందికి పైగా ఉన్నరంటే గ్రామంలో పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ప్లేట్‌లెట్‌లు పడిపోతుండటంతో సమీప ఆర్ఎంపీలు,ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరు తున్నారు. సుమారు గ్రామంలో 200మందికి పైగా జ్వరపీడుతులు ఇప్పటి వరకు సుమారు కోటి రూపాయాల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

గ్రామం మురికికూపం

చింతకాని మండలం నాగులవంచ మురికి కూపంగా మారింది. పాతఇనుప సామాన్ల షాపులు,చికెన్ షాపులలో వంటి వాటిలలో వచ్చిన వ్యర్థాలతో దోమలు వృద్ధి చెంది జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన బిల్లకంటి చిలకమ్మ(85)అనే మహిళ మృతి చెందడంతో గ్రామస్తులలో భయాందోళన మరింత పెరిగింది. పరిశుభ్రతకు ప్రత్యేక సిబ్బందితో పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ పడిశాల లక్ష్మినారాయణ,పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో సర్వే చేసి రోగులకు చికిత్సలు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.

డెంగ్యూతో వృద్ధురాలి మృతి

నాగులవంచలో బిల్లకంటి చిలకమ్మ (85)సోమవారం డెంగ్యూజ్వరంతో మృతి చెందారు. ఆమె పదిరోజులు జ్వరం తో బాధపడుతోంది.స్థానికంగా చికిత్స పొందు తున్న ప్పటికీ పరిస్థితి విషమించడంతో ఆది వారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి ప్రైవేట్ ఆసుపత్రికి తరలిం చగా చికిత్స పొందతూ మృతి చెందారు.

దోమల నిర్మూలనతోనే జ్వరాలు అదుపు

● **ఖమ్మం డీఎంహెచ్‌వో కొండల్‌రావు**

దోమలను నిర్మూలిస్తేనే జ్వరాలు అదుపు చేయవచ్చని ఖమ్మం జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు తెలిపారు. మండల పరిధిలోని జ్వర పీడుతులతో నివడిన నాగులవంచ గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఎప్పటికప్పుడు వైద్యశిబిరాలు నిర్వహించి చికిత్స చేస్తున్నట్లు వివరించారు. నాగులవంచలో జ్వరాల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వారిలో 26 మంది డెంగ్యూ సోకిన్నట్లు తెలిపారు. వారం రోజుల్లో జ్వరాలు పూర్తి స్థాయిలో అదుపులోకి తెస్తామన్నారు. అయన వెంట జిల్లా మల్లేరియ అధికారి రాంబాబు,సర్పంచ్ పడిశాల లక్ష్మినారా



పెంటదిబ్బలను పరిశీలిస్తున్న కొండల్‌రావు

ఖమ్మంలో ఏటీఎం నుంచి రూ.లక్ష చోరీ

ఖమ్మం క్రైం: ఖమ్మంలో సోమవారం సైబర్ నేరం నమోదయ్యింది.. ఖాతాదారుడికి తెలియకుండానే అతడి ఏటీఎం నుంచి రూ.లక్ష రూపాయలు ఆన్‌లైన్ లావాదేవీలు జరిగాయి. రాపర్తి నగర్ ప్రాంతానికి చెందిన చిన్ని నవీన్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఖమ్మంలోని స్వగృహానికి వచ్చిన అతను ఆదివారం అర్ధరాత్రి డీఆర్‌డీఏ వద్దగల ఏటీ ఎం నుంచి తన ఖాతాలో రూ.ఐదువేలు డ్రాచేశాడు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికి అతడి ఖాతానుంచి లక్షరూపాయల ఆన్‌లైన్ కొనుగోళ్లు జరిగి నట్లు మెసేజ్ రావటంతో ఖంగుతిన్నాడు.. రాత్రి సమయం కావటంతో సోమవారం బ్యాంకుకు సమాచారం ఇచ్చాడు. టుటౌన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని సైబర్ క్రైం విభాగానికి అప్పగించారు.

మంటల్లో పడి బాలుడి మృతి



మృతి చెందిన బాలుడు

కరకగూడెం: మంటల్లోపడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో సోమవారం జరిగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన సోడి ఈడమయ్య, అడమమ్మ కటుంబం మండల పరిధిలోని పద్మాపురం పంచాయతీ నీలాద్రిపేట గ్రదమంలో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరిలో చిన్నవాడైన మంగయ్య(ఐదు నెలలు) ఆదివారం రాత్రి నిద్రిస్తున్నాడు. ఈ సమయంలో దోమలు కడుతున్నాయని ఏడుస్తుండటంతో మంచం పక్కన కట్టెలతో మంట ఏర్పాటు చేశారు. నిద్రిస్తున్న సమయంలో మంచంపై నుంచి మంటల్లో పడటంతో మృతి చెందాడు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	08

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

(ఆలయ సమాచారం)

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	19
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,000	4,800	5,050
మిర్చి	2,500	3,800	5,000
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,800	4,000	4,380
పెసలు	3,050	4,050	5,100
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	24	29
కొత్తగూడెం	24	28

తానా ఆధ్వర్యంలో
డెట్రాయిట్‌లో తెలుగు గ్రంథాలయం ఏర్పాటు



గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేసిన ప్రవాసాంధ్రులు ఇన్‌సెట్‌లో తానా అధ్యక్షుడు జయశేఖర్

భద్రాచలంటౌన్: తెలుగుభాషపై వారి మమకారం మరువలేనిది. దశాబ్ధాల కాలం క్రితం ఎల్లలు దాటినా తెలుగు భాషపై వారికున్న వాత్సల్యాన్ని మరువకుండా తమదైన శైలిలో తెలుగుభాషాభివృద్ధికి తానా కృషి చేస్తోంది. డెట్రాయిట్‌లోని నోవాయిలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తెలుగు గ్రంథాలయాన్ని తానా(తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ప్రారంభించింది. తెలుగు భాషను ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు నేర్పేందుకు, పట్టు సాధించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తానా అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన ఫోన్లో మాట్లాడుతూ తానా వివిధ రూపాల్లో తెలుగు భాషాభివృద్ధికి తమవంతు పాత్ర పోషిస్తోందన్నారు. ఆన్‌లైన్‌లో తొలి తెలుగు డిక్షనరీ రూపొందించి, గిడుగు రామ్మూర్తిపంతులు చూపిన మార్గంలో పయనించేందుకు కృషి చేస్తుందన్నారు గ్రంథాలయం ఏర్పాటుకు తానాతో పాటు తెలుగుసాంస్కృతిక విభాగం దోహదపడ్డాయని తెలిపారు.

రేపు, ఎల్లుండి ఇరుజిల్లాల్లో
మంత్రి తుమ్మల పర్యటన



ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం /ఖమ్మం కలెక్టరేట్: రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 30,31న బుధ, గురువారాల్లో జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన 30న మధ్యాహ్నం ఒంటిగంటకు బయల్దేరి ఖమ్మం చేరుకుంటారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటలో రామ్‌లీలా ఫంక్షన్‌హాల్లో జరిగే మీటింగ్‌లో పాల్గొంటారు. 31న ఉదయం 11గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం లచ్చగూడెంకు వెళ్లి అక్కడ అటవీశాఖ మంత్రి జోగురా మన్నతో కలిసి హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు దమ్మపేట మండలం అంకెపాలెంచేరుకుని అక్కడ అశ్వారావుపేట నియోజకవర్గ సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొంటారు. అక్కడ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కాలనీని మంత్రి తుమ్మల ప్రారంభిస్తారు.

సౌత్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలకు
ఇరు జిల్లాల క్రీడాకారులు



సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన ఉభయ జిల్లా జట్టు

కొత్తగూడెం అర్బన్: కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో సెప్టెంబర్ 18, 19తేదీల్లో జరిగే అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టులో ఇరు జిల్లాలకు చెందిన 11మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఖమ్మం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో కే. రాజేష్, జె. అయ్యప్ప, ఎస్. సాయి, ఎ. మైథిలి, తేజశ్రీ (ఖమ్మం), బి. కార్తీక్ (పాల్వంచ), సీహెచ్. నవీన్ కుమార్ (చర్ల), ఎస్. మహేష్‌రెడ్డి (భద్రాచలం), డి. సుష్మా బాయి, కే. మాన్విత (కొత్తగూడెం), గౌతమి (సత్తుపల్లి) ఎంపికయ్యారు. ఎంపికైనవారికి ఒకటినుంచి 15 వరకు హైదరాబాద్‌లో క్యాంపులో పాల్గొనాల్సి ఉంటుందని వివరించారు. క్రీడాకారులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్, డీఎస్‌సీ కోచ్ ఎండీ. గౌస్, డీవైఎస్ఓ వెంకట ర ంగయ్య, కోశాధికారి రాజేంద్ర ప్రసాద్, అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బి. హన్మంతరావు అభినందించిన వారిలో ఉన్నారు. మరిన్ని వివరాల కోసం క్రీడాకారులు 7207402792 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పామాయిల్ గెలలకు రూ.3.22 కోట్లు విడుదల

దమ్మపేట: పామాయిల్ గెలల డబ్బులు విడుదలయినట్లు టీఎస్‌ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట డివిజినల్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ ఆగష్టు 14వ తేదీ నుంచి ఇరవైవ తేదీ వరకు అశ్వారావుపేట డివిజన్ పరిధిలో గెలలు తోలిన రైతుల ఖాతాల్లో వీటిని జమవుతాయన్నారు. మొత్తం 710 మంది రైతులకు 4555.129 మెట్రిక్ టన్నుల గెలలకు రూ.3.22 కోట్లు విడుదల అయినట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. రైతులు దీన్ని గమనంలోకి తీసుకోవాలని ఆయన కోరారు.

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపొపాడి ▶ ....
4. చపందార ▶ ....

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి


జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



ఎక్కడి సమస్యలు అక్కడే!

● పంచాయతీ పాలకవర్గాలకు నాలుగేళ్లు పూర్తి
● నిధుల మంజూరులో ప్రభుత్వాల శీతకన్ను

ఇల్లెందురూరల్: గ్రామపంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరి నాలుగేళ్లు పూర్తయ్యాయి. మరో ఏడాదిలోగా ప్రస్తుత పాలకవర్గాల పదవీ కాలం పూర్తవుతుంది. ఇప్పటి వరకు గ్రామపంచాయతీల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉన్నాయి.. 2013లో గతగ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. నాలుగేళ్ల పదవీ కాలంలో పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు అంతంతమాత్రమే. ఫలితంగా సమస్యలు పరిష్కారం కాక.. గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయి. దీంతో ప్రజలు పాలకవర్గాలపై పెదవి విరుస్తున్నాయి. సొంత ఆదాయ వనరులు లేక., పన్నులు వసూలు కాక.. ప్రభుత్వాలు నిధులు విడుదల చేయక.. గ్రామ ప్రథమ పౌరులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు.



గ్రామపంచాయతీ కార్యాలయం

వేధిస్తున్న వసతుల లేమి

పంచాయతీలో ఆది నుంచి సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రస్తుత పాలకవర్గాలు ఎన్నికైన ఏడాదికే రాష్ట్రం ఆవిర్భవించింది. సొంత రాష్ట్రం.. నిధులు భారీగా మంజూరవుతాయి. అభివృద్ధి చేసుకోవచ్చు అని గ్రామ ప్రథమ పౌరులు సంతోషం వ్యక్తం చేశారు. కానీ వారి ఆనందం ఆదిలోనే ఆవిరయ్యింది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధి అందని ద్రాక్షగా మిగిలింది. అభివృద్ధి మాట దేవుడెరుగు కనీస సౌకర్యాలు కల్పించేందుక పాలకవర్గాలు ఆప సోపాలు పడాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికీ సరైన అంతర్గత రోడ్లు లేని, తాగునీటి సౌకర్యం లేని గ్రామాలున్నాయంటే అతిశయోక్తి కాదు.

నిధుల బెంగ

కేంద్రం 14వ ఆర్థిక సంఘం నిధులను అరకొరగా మంజూరు చేస్తోంది. మూడేళ్లుగా అసంపూర్తిగా ఉండటంతో పంచాయతీలో సమస్యలు తీరడంలేదు. ఈ కేటాయించిన నిధులలో ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో పాలకవర్గాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. జిల్లాలో ప్రతీ పంచాయతీకి ఏడాదికి రూ. 2లక్షల నుంచి 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. ఆర్థిక సంఘం ద్వారా అరకొరగా పంచాయతీలకు మంజూరైన నిధులలో తాగునీటి పథకాల మరమ్మత్తులకు, విద్యుత్ బకాయిలు, వీధిదీపాల ఏర్పాటుకు నలభై శాతం నిధులు ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విధించడం గమనార్హం. దీంతో తాము అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయామని సర్పంచ్‌లు పేర్కొంటున్నారు.

అక్కరకు రాని పథకాలు

గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రవేశపెట్టిన పథకాలు పూర్తిస్థాయిలో ఉపయగపడటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మన ప్రణాళిక, గ్రామజ్యోతి పథకాలు ప్రజల సమస్యల పరిష్కరించడంలో మౌళిక సదుపాయాల కల్పంచడంలో విఫలమయ్యాయి. మూడేళ్లుగా గ్రామజ్యోతి పథకంలో ప్రతిపల్లెలో కావాల్సిన సదుపాయాలు అన్వేషించి ఒక్కో గ్రామంలో చేపట్టే పనులకు రూ. కోట్లల్లో అంచనా రూపొందించారు. ఇప్పటి వరకు నయాపైసా గ్రామాల అభివృద్ధికి కేటాయించలేదు. గ్రామజ్యోతి పేరిట ప్రతి గ్రామంలో ఏడు కమిటీలను నియమించి ఏటా శిక్షణ ఇస్తున్నా నామ మాత్రంగానే మారాయి.

క్షేత్రస్థాయిలో సిబ్బంది కరువు

గ్రామపంచాయతీల పరిధిలో ప్రతి గ్రామానికి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాంటే పంచాయతీ సిబ్బంది క్రీయాశీలకంగా పని చేయాలి.. జిల్లాలో 205 గ్రామపంచాయతీలుండగా 87మందేకార్యదర్శులు ఉండటంతో గ్రామాల్లో సమస్యల పరిష్కారం నోచక ప్రజలు అవస్థలుపడుతున్నారు. సంవత్సరాల కొద్ది పంచాయతీ కార్యదర్శుల నియామకం లేకపోవడంతో గ్రామీణ ప్రజల కష్టాలు అధికమవుతున్నాయి. పంచాయతీలో కార్యదర్శుల కొరత మూలంగా సమస్యలు తీరడంలేదు.

నిబంధనలను సడలించాలి

నాగరత్నమ్మ, సర్పంచ్, సుదిమళ్ల

14వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుల నిబంధనను సడలించాలి. ఈ నిధులను కేవలం త్రాగునీరు, విద్యుత్ బల్బుల మరమ్మత్తులు వంటి కోసమే ఖర్చు చేయాల్సివుంది. మిగతా అభివృద్ధి పనులకు ఈ నిధులు ఖర్చు చేయరాదని నిబంధనలు చెబుతున్నాయి. అయితే పంచాయతీల సమస్యలను పరిష్కరించేందుకు నిబంధనలు విధించొద్దు.

పంచాయతీలకు నిధులు పెంచాలి

రాము, సర్పంచ్ రాఘబోయినగూడెం

ప్రభుత్వం ఇస్తున్న నిధులు గ్రామపంచాయతీల్లో జరిగే అభివృద్ధి పనులకు సరిపోవడంలేదు. పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలి. పంచాయతీలు నిధులు లేమితో సతమతమవుతున్నాయి. నిధులు లేక పంచాయతీలోని అనేక గ్రామాల సమస్యలు పరిష్కరించలేకపోతున్నాం

జమిందార్ రాజేశ్వరరావు కన్నుమూత



రాజేశ్వరరావు (ఫైల్)

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి బాలాజీ ఆలయ మాజీ చైర్మన్, రాజాపురం గ్రామానికి చెందిన కాళ్లూరి రాజేశ్వరరావు(85)అనారోగ్యంతో సోమవారం కన్ను మూశారు. కొంత కాలంగా హైదరాబాద్‌లోని ప్రవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ అక్కడే చనిపోయారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రాజేశ్వరరావు బాలాజీ ఆలయానికి చైర్మన్‌గా పని చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. ఇంటి ఆవరణలో గోశాల నిర్వహించి వందకుపైగా ఆవులను పోషించారు. వేలాది ఎకరాలతో భూస్వామిగా పెరుపొందారు. ఆయన మాజీ ప్రధాని, దివంగత పీవీ.నర్సింహరావుకు బంధువు. రాజేశ్వరరావు నామారం గ్రామ సమీపంలో లక్షలాది రూపాయలు వెచ్చించి శివాలయం నిర్మించారు. పేదలకు, ఆలయాలకు ఇళ్ల స్థలాలుగా భూములు పంపిణి చేశారు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, బోయినపల్లి పెద్ద సుబ్బారావు పంతాపం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలను మంగళవారం నిర్వహించనున్నారు.

సింగరేణిలో 'గుర్తింపు'వేడి

బొగ్గు బావుల్లో ఎన్నికల సందడి ● బలాబలాల బేరీజులో పార్టీలు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో కార్మిక సంఘాల నేతలు అప్రమత్తమయ్యారు. ఏఐటీయుసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్, బీఎంఎస్, ప్రాంతీయ కార్మిక సంఘాలు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్), తెలుగునాడు ట్రేడ్ యూనియన్ (టీఎన్‌టీయుసీ), ఐఎఫ్‌టీయూ, మరో 15 ప్రాంతీయ కార్మిక సంఘాలు కూడా పోటీలో నిలవనున్నాయి. సింగరేణి వ్యాప్తంగా 50వేల మంది కార్మికులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశముంటుంది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) మూడుసార్లు, ఒకసారి ఐఎన్‌టీయుసీ, మరొకసారి టీబీజీకేఎస్ విజయం సాధించాయి.

ఇలా ప్రారంభం

సింగరేణి సంస్థలొ మొట్టమొదటి సారిగా 1998 సెప్టెంబర్ తొమ్మిదిన గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీపై గెలుపొందింది. అయితే అప్పట్లో రెండేళ్లకోసారి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించారు. 2001లో జరిగిన ఎన్నికల్లో కూడా ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీపై విజయం సాధించింది. 2003లో ఐఎన్‌టీయుసీ విజయం సాధించింది. 2007లో ఏఐటీయుసీ విజయం సాధించింది. ఆ తర్వాత కొంతకాలం వరకు ఎన్నికలను నిర్వహించలేదు. 2012, జనవరి 28న నిర్వహించిన ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఏఐటీయుసీపై విజయం సాధించింది. పదవి కాలం ముగిసినా చీఫ్ లేబర్ కమిషన్ ఎన్నికలు నిర్వహించలేదు. ఇటీవల ఆరోసారి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్‌ను ప్రకటించారు. అక్టోబర్ ఐదున ఎన్నికలు నిర్వహిస్తారు.

అధికార ఎమ్మెల్యేలకు సవాల్

సింగరేణి విస్తరించి ఉన్న ఆరు జిల్లాల్లోని కోల్‌బెల్ట్‌కు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేలకు సింగరేణి ఎన్నికలు ఒక సవాల్‌గా మారింది.. ఇప్పటికే కోల్‌బెల్ట్ పరిధిలో పలు పార్టీలకు చెందిన సుమారు 30మంది వరకు ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో ఎక్కువ భాగం అధికార పార్టీ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలే. ఒక్కో ఏరియా ఇద్దరేసి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలతోపాటు ఇద్దరు మంత్రులకు ప్రచార బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. కాంగ్రెస్ పార్టీకి ఆయా పరిధిలలో ఉన్న నేతలకు బాధ్యతలను కూడా అప్పగించేందుకు సిద్ధమైంది. ఏఐటీయుసీకి సంబంధించి సీపీఐ కూడా ఆయా ఏరియాల్లో ఎన్నికల బాధ్యులను నియమించింది. సీపీఎం అనుబంధ సంఘమైన సీఐటీయూ ఆయా ఏరియాలకు బాధ్యులను నియమించింది. మరో కార్మిక సంఘమైన హెచ్ఎంఎస్ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇటీవల కాలంలో కొత్తగూడెం ఏరియాలో కూడా హెచ్ఎంఎస్ కార్మిక సంఘం కార్మికులను తనవైపునకు తిప్పుకుని కొంత బలాన్ని పెంచుకుంది.

ఇవీ బలాబలాలు

ఏఐటీయూసీ గత ఎన్నికల్లో రెండు ఏరియాల్లో గెలుపొందింది. ఐఎన్‌టీయుసీ కూడా రెండు ఏరియాల్లో విజయం సాధించింది. మిగతా ఏరియాల్లో టీబీజీకేఎస్ సంఘం విజయం సాధించింది. ఈసారి వారసత్వం అంశమే ఎన్నికల్లో కీలకపాత్ర పోషించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏఐటీయూసీ, సీఐటీయూకి వామపక్ష పార్టీలు, టీబీజీకేఎస్‌కు అధికార టీఆర్ఎస్, ఐఎన్‌టీయూసీకి కాంగ్రెస్, టీఎన్‌టీయూకు టీడీపీ అండదండగా నిలుస్తున్నాయి.

2000 కిలోల బెల్లం,100కిలోల పటిక స్వాధీనం

అశ్వారావుపేట రూరల్/ టౌన్: అక్రమంగా తరలిస్తున్న 2000 కిలోల బెల్లం, 100 కిలోల పటిక అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వ్యానును స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు.ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలంలో సోమవారం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపుడి నుంచి మండల సరిహద్దులోని మేడేపల్లికి బెల్లాన్ని వ్యానులో తరలిస్తున్నారు. సమాచారం మేరకు సీఐ ఇందుమతి తనిఖీలు నిర్వహించారు. బచ్చువారిగూడెం సమీపంలో రాత్రి రెండున్నర ప్రాంతంలో బెల్లం తరలిస్తున్న వాహనాన్ని తనిఖీ చేశారు. 2000కిలోల బెల్లం, 100 కిలోల పటిక ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన బెల్లం, పటికవిలువ రూ.లక్ష వరకు ఉంటుంది. డ్రైవర్, క్లీనర్ నర్సింహారావు, సబ్రమణ్యంను అరెస్ట్ చేసి కోర్టు లో హాజరుపరిచారు. దాడుల్లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకు జ్వరం!

● ప్రబలుతున్న అంటు వ్యాధులు..
● రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు

(ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం): పదిరోజులుగా జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీల నిర్లక్ష్యం ఫలితంగా పారిశుధ్యం అధ్వానంగా మారింది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా గత పదిరోజుల్లో జిల్లాలో జ్వరపీడితుల సంఖ్య పెరిగింది. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు వెలుగు చూస్తుండటంతో వైద్యశాఖను నివ్వెరపరుస్తోంది. అన్నపురెడ్డిపల్లి మండలంలో జ్వరాల బారినపడి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు.అన్నపురెడ్డిపల్లికి చెందిన శశిధర్ అనే బాలుడు జ్వరం బారిన పడ్డాడు. ఎంతకు తగ్గకపోవడంతో కుటుంబ సభ్యులు రక్త పరీక్షలు నిర్వహించగా డెంగ్యూగా నిర్ధారణైంది. ఈక్రమంలో కుటుంబ సభ్యులు అతడికి చికిత్స అందిస్తున్నారు.



అశ్వారావుపేటలో ఆసుపత్రి ఎదుట రోగుల బారులు

ఆసుపత్రులు కిటకిట

జ్వర పీడితులతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు అనే తేడా లేకుండా కిటకిటలాడుతున్నాయి. కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి రోజుకు 400నుంచి 500మంది జ్వరపీడితులు వస్తున్నారు. ఆసుపత్రి సామర్థ్యం 100పడకలు మాత్రమే. వైద్యాధికారులు మరో 50 పడకలను అదనంగా ఏర్పాటు చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 300నుంచి 400మంది రోగులు వస్తున్నారు. వీరిలో పొరుగున్న ఉన్న ఛత్తీస్‌గఢ్, ఏపీ రాష్ట్రానికి చెందిన వారు కూడా ఉండటం గమనార్హం. పాల్వంచలోని ఏరియా ఆసుపత్రికి రోజుకు 200నుంచి 300మంది జ్వరపీడితులు వస్తున్నారు. వీరిలో ఎక్కువగా మలేరియా పాజిటివ్ లక్షణాలు వారు ఉండటం గమనార్హం. ఇల్లెందు ఏరియా ఆసుపత్రికి 100నుంచి 200 మంది వస్తుండటం గమనార్హం.

పారిశుధ్యం అధ్వానం

వర్షాలు కురస్తుండటంతో గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారింది. మలేరియా ప్రభావిత జిల్లాల్లో భద్రాద్రి కొత్తగూడెం ప్రథమ స్థానంలో ఉందని వైద్యఆరోగ్యశాఖ హెచ్చరించినా పరిస్థితిలో మార్పు లేదు. జిల్లాలో సుమారు 1000 మురికి వాడలున్నాయి. ఆ ప్రాంతాల్లో దోమల నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు దాదాపు శూన్యం. గంబూషియా చేపలు, ఆయిల్ బాళ్ల వినియోగంలో జిల్లా వెనుకపడే ఉంది. దోమల నివారణకు ప్రముఖంగా వినియోగించే తెరల పంపిణీ అంతంతమాత్రంగా చేపట్టడం అధికారుల తీరును తేటతెల్లం చేస్తోంది. ప్రస్తుత సీజన్‌లో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మన్యంలో వీటి తీవ్రత అధికంగా ఉంటుంది. గతంలో ఈ ప్రాంతంలో డెంగ్యూ, మలేరియా కేసులు నమోదయ్యాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుత పరిస్థితి కూడా గతం కంటే భిన్నంగా ఏమీలేదు.

కిట్లు ఎక్కడ?

సీజనల్ వ్యాధులు ప్రబలినప్పుడు సోకింది మలేరియా లేదా డెంగ్యూ నిర్ధారించేందుకు అయా ఆసుపత్రుల్లో కిట్లు లేవు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జ్వరం పీడితులను ఏరియా ఆసుపత్రులకు పంపిస్తున్నారు. అసలే జ్వరం, ఆపై నిస్సత్తువ. గత్యంతరం లేక రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా అక్కడి వైద్యులు అవసరం లేకున్నా పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోగుల నుంచి భారీగా ఫీజలు వసూలు చేస్తున్నారు.

హలో..సింగరేణి
సీఎండీ ఆఫీస్, హైదరాబాద్
040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం
08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ
08744-243021
డైరెక్టర్ ఆపరేషన్స్
08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్
08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం
08744-245005
డైరెక్టర్ పీపీ
08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్
08744-245967



కేవోసీ కార్యాలయ ఆవరణను శుభ్రం చేస్తున్న దృశ్యం

పరిశుభ్రత ప్రధానం

టేకులపల్లి: వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం లక్ష్మీనారాయణ కోరారు. స్వచ్ఛ భారత్ పరిశుభ్రత పక్షోత్సవాలల్లో భాగంగా సోమవారం కేవోసీ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ పఖ్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు, కార్మికులతో కలిసి ఆయన కేవోసీ కార్యాలయ ఆవరణలో చెత్తను శుభ్రం చేశారు. స్వచ్ఛ కార్మికులుగా ఉండేందుకు కార్మికులు స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవోసీ పీవో వేణుగోపాల్, సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ జిల్లా నూతనకమిటీ ఎన్నిక

కొత్తగూడెం అర్బన్: దళిత హక్కుల పోరాటసమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శేషగిరిభవన్‌లో సోమవారం జరిగిన జిల్లా కౌన్సిల్ తొలి సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బరిగెల సాయిలు, ఉపాధ్యక్షుడు గెలమయ్య సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. సంఘం అధ్యక్షుడిగా జంగం మోహన్‌రావు, కార్య నిర్వహక అధ్యక్షుడిగా పెరాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పండా ఆనంద్, సదరం సమ్మయ్య, చింతల కనకయ్య, పోగుల కోటేశ్వరరావు, దారా శ్రీను, కొచ్చెర్ల జోసెఫ్, మాటేటి గోపాల్, ప్రచార కార్యదర్శిగా కంచర్ల జమలయ్య, కోశాధికారిగా మాతంగి లింగయ్యతోపాటు మహిళా కన్వీనర్‌గా మేధిని లక్ష్మి కార్యవర్గసభ్యులుగా రత్నకుమారి, మరియమ్మ, ధనలక్ష్మి ఎంపికయ్యారు.



మాట్లాడుతున్న సంక్షేమ అధికారి సత్యనారాయణ

గిరిజన బాలికల కళాశాల వసతి గృహ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జూలూరుపాడు: మండలంలోని పడమటనర్సాపురంలో ఏర్పా టు చేసిన గిరిజన కళాశాల బాలికల వసతిగృహంలో అడ్మిషన్ల కోసం గిరిజన బాలికలు దరఖాస్తులు చేసుకోవాలని ఇల్లెందు డివిజన్ గిరిజన సహాయ సంక్షేమ అధికారి సత్యనారాయణ కోరారు. సోమవారం పడమట నర్సాపురంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నర్సాపురంలో పోస్ట్‌మెట్రిక్ వసతి గృహ నిర్మాణాన్ని చేపడుతోందని, పనులు పూర్తి కాకపోవడంతో ఆశ్రమ బాలికల పాఠశాలలో ఈ ఏడాది ఒక గదిలో కళాశాల బాలికలకు వసతి ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదివే గిరిజన బాలికలు ఈ వసతిగృహంలో చేరవచ్చన్నారు. వసతి గృహంలో చేరిన బాలికలకు వారానికి రెండు సార్లు చికెన్‌తో మిగతా రోజుల్లో కోడిగుడ్లతో భోజనం ఉంటుందన్నారు. తమ దరఖాస్తులను పడమటనర్సాపురంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో సమర్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం వీరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

వేజ్‌బోర్డుకు ఏడురోజుల పనివిధానం షరతు

- ఆగ్రహిస్తున్న కేంద్ర కార్మిక సంఘాలు
- 31న తుది చర్చలు

ఇల్లెందు: దేశ వ్యాప్తంగా బొగ్గుగని కార్మికులు, ఉద్యోగుల 10వ వేజ్‌బోర్డ్‌కు బొగ్గుగనుల యాజమాన్యాలు ఏడురోజుల పనివిధానాన్ని షరతుగా విధించడంచర్చనీయాంశమైంది. ఈ పరిణామం పట్ల జాతీయ కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 24, 25 తేదీల్లో జరిగిన జేబీసీసీఐ సమావేశాల్లోనే 10వ వేతన ఒప్పందం ఖరారవుతుందని, మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్(ఎం వోయూ) జరుగుతుందని కార్మికులు ఆశించారు. అనూహ్యంగా కోల్ ఇండియా యాజమాన్యాలు బొగ్గు పరిశ్రమల్లో ఏడు రోజుల పనివిధానాన్ని అమలుచేస్తామని, ఇందుకు అంగీకరిస్తేనే మినిమం గ్యారంటీ బెనిఫిట్(ఎంజీబీ)గా వేజ్‌బోర్డ్‌లో 20శాతం పెంపుదలకు అంగీకరిస్తామని షరతు విధించడంతో చర్చల్లో సందిగ్ధం ఏర్పడింది.

తొలుత సుధీర్ఘంగా జరిగిన చర్చల్లో..

- 1-07-2016 నుంచి ఐదేళ్ల కాల పరిమితితో కూడిన 10వ వేజ్‌బోర్డ్‌కు, 20శాతం మినిమం గ్యారంటీ బెనిఫిట్‌కు, 100శాతం డీఏ న్యూట్రలైజేషన్‌కు నాలుగు శాతం అలవెన్స్‌ల పెంపు
- సీఎంపీఎఫ్ పెన్షన్ స్కీంకు ఏడు శాతం కార్మికుల నుంచి, మరో ఏడు శాతం బొగ్గుగనుల యాజమాన్యాల నుంచి రికవరీ
- కాంట్రిబ్యూటరీ మెడికల్ స్కీంకు ఉద్యోగ విరమణ చేసే కార్మికులు 40వేలు చెల్లించాలి. దీనికి యాజమాన్యం రూ. 18వేలు కలిపేందుకు అంగీకారం కుదిరింది.
- 1-07-2016కు ముందు ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు యాజమాన్యం వాటా చెల్లించబోదని యాజమాన్యాలు స్పష్టం చేశాయి.
- అటెండెన్స్ బోనస్ విషయంలో అండర్‌గ్రౌండ్ కార్మికులు 18 మస్టర్లు, ఉపరితల కార్మికులకు 22 మస్టర్లు వుంటేనే చెల్లించాలి.
- అండర్‌గ్రౌండ్ అలవెన్స్ సైతం నెలకు 16 మస్టర్లు వుంటేనే చెల్లించాలని సూచన ప్రాయంగా కార్మిక సంఘాలు, యాజమాన్యాలు నిర్ణయించాయి.
- స్పెషల్ అలవెన్స్‌ను 1-07-2017న కొత్తబేసిక్‌పై నాలగు శాతం లెక్కించి,స్థిరీకరించి 1-07-2016 నుంచి చెల్లించేందుకు అంగీకారం కుదిరింది.
- ఇంటి అద్దె అలవెన్స్(హెచ్ఆర్‌ఏ), 1-07-2016న ఉన్న కొత్తబేసిక్‌పై గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులకు రెండు శాతం, మునిసిపల్ ఏరియాలో పనిచేసే కార్మికులకు 10శాతం, కార్పొరేషన్ ఏరియాలో పని చేసే కార్మికులకు 20శాతం హెచ్ఆర్‌ఏను 1-09-2017 నుంచి చెల్లించేందుకు తొలుత ఆమోదించారు.

25వ తేదీన పొద్దుపోయే వరకు సుదీర్ఘంగా చర్చలు జరిగినప్పటికీ యాజమాన్యాలు ఏడు రోజుల పనివిధానం అంగీకరించాలని షరతు విధించడంతో కార్మిక సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. ఫలితంగా 30న డ్రాఫ్టింగ్ కమిటీ సమావేశం జరపాలని, కోల్‌కత్తాలో 31న తదుపరి వేజ్‌బోర్డ్ చర్చలు జరపాలని



నిర్ణయించాయి. కోల్ ఇండియా చైర్మెన్ సుదీర్ఘ భట్టాచార్య పదవీకాలం సైతం 31తో ముగుస్తుండటంతో 31న 10వ వేజ్‌బోర్డ్‌పై అంగీకారం కుదరవచ్చన్న ఆశాభావాన్ని, ఎట్టి పరిస్థితుల్లో బొగ్గుగనుల్లో ఏడు రోజుల పనివిధానాన్ని అంగీకరించేది లేదని, అవసరమైతే దేశవ్యాప్తంగా బొగ్గుగనుల్లో ఆందోళనలకు పూనుకుంటామని కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి.

31 ఒప్పందం జరగకపోతే పోరాటానికి సిద్ధంగా ఉండాలి

కొత్తగూడెం అర్బన్: పదో వేతన కమిటీ చర్చల్లో కేంద్ర ప్రభుత్వ వైఖరి, ప్రైవేట్ డైరెక్టర్ల జోక్యం వల్ల తీవ్ర జాప్యం జరుగుతోందని, కార్మిక సంఘాలు చర్చలను బహిష్కరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ నెల 31తేదీలోపు ఒప్పందం కుదరకపోతే దేశవ్యాప్తంగా సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ కమిటీ సభ్యులు మంద నర్సింహారావు విజ్ఞప్తి చేశారు. సోమవారం కొత్తగూడెంలోని గౌతంఖని ఓపెన్ కాస్ట్ (జీకేఓసీ), 7వ ఇంక్లైన్, రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్‌సీహెచ్‌పీ) వద్ద జరిగిన పిట్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం వైఖరి వల్ల చర్చల్లో మళ్లీ ప్రతిష్ఠంభన ఏర్పడిందన్నారు. చర్చల్లో యాజమాన్యం ఆచరణకు సాధ్యంకాని షరతులు పెట్టడం వల్లే చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడుతోందన్నారు. ఆ షరతులకు యూనియన్లు అంగీకరిస్తేనే 20శాతం వేతనం పెరుగుతుందని యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు విజయగిరి శ్రీనివాస్, కే. రమేష్ బాబు, కె. వీరస్వామి, టి.నాగేశ్వరరావు, కె. రాజయ్య తదితరులు ఉన్నారు.

విద్యుదుత్పత్తి కేంద్రాల నిర్మాణాలకు .. వర్షాల అడ్డంకి

డిసెంబరునాటికి కేటీపీఎస్ ఏడోదశనుంచి ఉత్పత్తి

- ‘ఆంధ్రజ్యోతి’తో జెన్కో పీడీ రాధాకృష్ణ

కేటీపీఎస్(పాల్వంచ): రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న విద్యుదుత్పత్తి జెన్కో ప్రాజెక్టు డైరెక్టర్ సి.రాధాకృష్ణ అన్నారు. పాల్వంచలోని కేటీపీఎస్ ఓఅండ్ఎం సందర్శనకు సోమవారం వచ్చిన డైరెక్టర్.. ‘ఆంధ్రజ్యోతి’తో మాట్లాడారు. 1020 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో మణుగూరులో నిర్మాణంలో ఉన్న భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) ప్రాథమికదశలోనే ఉందన్నారు. పుట్టింగుల్లో నీరు నిల్వటంతో పనులు సాగటం లేదని వివరించారు. రూ.5290కోట్ల వ్యయంతో పాల్వంచలోని కేటీపీఎస్‌కు అనుబంధంగా 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న కేటీపీఎస్ ఏడోదశ ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తవుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. యాదాద్రిలో 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో నిర్మించనున్న అయిదుయూనిట్ల పనులు మరో నెలరోజుల్లో ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కర్మాగారం నుంచి వచ్చే మూడేళ్లలో నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రావచ్చనే



కేటీపీఎస్ సీఈతో డైరెక్టర్ రాధాకృష్ణ

ఆశాభావాన్ని డైరెక్టర్ రాధాకృష్ణ వ్యక్తం చేశారు. ప్రస్తుతం జలవిద్యుత్ అందుబాటులో లేకపోవటం కారణంగానే ప్రధానంగా థర్మల్ విద్యుత్ ఉత్పత్తిపైనే ఆధారపడ్డట్టు తెలిపారు. కేటీపీఎస్‌లో కూలింగ్‌టవర్ మినహా మిగిలిన పనులన్నీ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేటీపీఎస్‌ను ఆదివారం సందర్శించిన కేంద్ర పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి జెన్కోలో జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలను డైరెక్టర్ వివరించారు.

‘జీకేఓసీ’లో సింగరేణి డాక్యుమెంటరీ పర్యావరణ ఛాయాచిత్ర ప్రదర్శన

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: కొత్తగూడెం ఏరియా జీకే ఓసీ వ్యూపాయింట్ వద్ద సింగరేణి ఎన్విరాన్మెంట్ ఫొటో గ్యాలరీ, ఎన్విరాన్మెంటల్ పారామీటర్ మేషరింగ్ పరికరాల ప్రదర్శనను సోమవారం ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణపై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. పట్టణ పాఠశాలలనుంచి 400 మంది విద్యార్థులు, 50మంది ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనను సందర్శించారు. పర్యావరణ పరిరక్షణ, ఎన్విరాన్మెంటల్ పారామీటర్ మేషరింగ్ సామగ్రితో సింగరేణి సంస్థ పాటిస్తున్న ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యూ పాయింట్ నుంచి ఓసీని వీక్షించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం షాలెం రాజు, జీకేఓసీ పీవో నారాయణరావు, జీకేఓసీ మేనేజర్ కరుణాకర్‌రావు, డిప్యూటీ మేనేజర్ ఎన్విరాన్మెంట్ సత్యనారాయణ, జె. శ్రీనివాసరావు, ఎస్‌వై.మేనేజర్ ఐటీ శేషశ్రీ, సీనియర్ పీవో అశోక్, సింగరేణి స్కూల్, సెయింట్‌జోసఫ్ విద్యార్థులు, పాల్గొన్నారు.

కేటీపీఎస్‌లో .. ‘1535’ ఎన్నికల ప్రచారం

కేటీపీఎస్(పాల్వంచ): తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఎనిమిదో తేదీన నిర్వహించనున్న గుర్తింపుసంఘ ఎన్నికల్లో 1535 గుర్తు నక్షత్రంపై ఓటువేసి గెలిపించాలని తెలంగాణ



కేటీపీఎస్ కోల్‌ప్లాంట్‌లో ప్రచారం చేస్తున్న వజీర్

స్టేట్ పవర్‌ఎంప్లాయిస్ యూనియన్(1535)రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ.వజీర్ పిలుపునిచ్చారు. పాల్వంచలోని కేటీపీఎస్ ఓఅండ్ఎం బీ స్టేషన్ కోల్‌ప్లాంట్‌లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడేసంఘం తమదేనని వజీఆర్ అన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో చేసిన పోరాటాలతో అనేకమంది జెన్కోలో ఉద్యోగాలుపొందారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో 1535బలంగా ఉందని కార్మికులు పనిచేసే తమకే పట్టంకట్టాలని కోరారు. వివిధ డివిజన్‌లలో జరిగిన ప్రచారంలో నాయకులు పి.రాము, కొర్రా వెంకట్‌నాయక్, మురళీకృష్ణ, శంకర్‌మణి, డి.రాధాకృష్ణ, ఎ.వెంకటేశ్వర్లు, మల్లేష్, రహీం, విజయకుమార్, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బెల్టు నిర్వాహకులపై బైండోవర్ కేసులు

జూలూరుపాడు: గణేష్ ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తగా బెల్టుషాపుల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. పడమటి నర్సాపురం, పాపకొల్లు గ్రామాలకు చెందిన 21మందిపై కేసులు నమోదు చేసి, వారిని తహసీల్దార్ కోర్టులో హాజరుపరుస్తామని ఆయన తెలిపారు.

ఒకటిన కొత్తగూడెంలో సదరం శిబిరం

దమ్మపేట: జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సెప్టెంబరు 1వ తేదీన సదరం శిబిరం జరుగుతుందని, వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ ఏపీవో సుధాకర్ కోరారు. దమ్మపేటలో ఆయన సోమవారం మాట్లాడారు. వైకల్యం కనపడే విధంగా రెండు ఫొటోలు, ఆధార్ కార్డుతో హాజరవ్వాలన్నారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తాగునీటికి కటకట

- గాడ్రాలలో మూలనపడిన రక్షిత పథకాలు
- పట్టించుకోని అధికారులు
- ప్రబలుతున్న వ్యాధులు
- అవస్థలు పడుతున్న గిరిజనులు

అశ్వారావుపేట: మండల పరిధిలోని మారుమూల గ్రామం గాడ్రాలలోని రక్షిత తాగునీటి పథకాలు మూలనపడ్డాయి. రెండు నెలలుగా గాడ్రాల గ్రామంలోని నీటి పథకాలు పనిచేయకపోయినా ప్రజా ప్రతినిధులు, అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దీంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 100 గిరిజన కుటుంబాలు నివసిస్తున్న గాడ్రాలలో 2000 సంవత్సరానికి ముందు సమీపంలోని వాగులో మోటారును ఏర్పాటు చేసి, మినీ ట్యాంకు ద్వారా గ్రామస్థులకు నీటిని అందజేసేవారు. మోటారు నాలుగు సంవత్సరాల క్రితం ఉధృతంగా ప్రవహించిన వాగులో కొట్టుకొనిపోయింది. అప్పటినుంచి తిరిగి మోటారును ఏర్పాటు చేయకపోవడంతో, గ్రామంలోని మినీ ట్యాంకు వృథాగా మారింది.


చేతిపంపునకు అమర్చిన మోటారు

రెండు నెలలుగా..

నీటి కోసం గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామంలో మరో సింటెక్స్ ట్యాంకును ఏర్పాటు చేసి, దానికి సమీపంలోని చేతిపంపులో మోటారును ఏర్పాటు చేసి నీటిని ఎక్కించారు. ఈ మోటారు రెండు నెలల క్రితం పాడైపోగాయి తీసుకెళ్లారు. కానీ ఇంత వరకు మరమ్మతు చేయలేదు. ఇవి తప్ప గ్రామంలో చేతిపంపులు కూడ లేవు. దీంతో గ్రామస్థులు సమీపంలోని వాగులో నుంచి, పాఠశాల ఆవరణలోని చేతి పంపు నుంచి నీటిని తెచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల ద్వారా కొత్త నీరు వస్తుందని, వాటిని వాడుతుండటంతో పలు వ్యాధులు ప్రభలుతున్నాయని గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తమ ఇబ్బందులు తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు.


గాడ్రాలలో సింథటిక్ వాటర్‌ట్యాంకు

నెలైనా పట్టించుకోవడం లేదు..!

- ప్రధాన పైపులైన్‌కు లీకులు
- వృథాగా పోతున్న తాగునీరు

ములకలపల్లి (జగన్నాథపురం): మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఓవర్ హెడ్‌ట్యాంకు నుంచి ఇళ్లకు నీరు సరఫరా జరిగే ప్రధాన పైపులైన్‌కు లీకు ఏర్పడింది. దీంతో తాగునీరు కలుషితమవుతుంది. నెలరోజులుగా పైపులైన్ లీకవు తున్న సంబంధిత పంచాయతీ అధికారులు నేటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న ముళ్లపాటి వెంకటేశ్వరరావు ఇంటి ముందు పైపు లీకు కాగా.. నీటితో బస్టాండ్ సెంటరంతా బురదమయంగా మారడంతో పలువురు అవస్థలు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


జగన్నాథపురంలో ఇదీ పరిస్థితి

విప్లవ పార్టీలపై నిర్బంధాలు ఆపాలి: ఎన్డీ

చంద్రుగొండ: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే విప్లవ పార్టీలపై ప్రభుత్వం నిర్బంధాలను ఆపాలని న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చంద్రుగొండలో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నాయకులు తహసీల్దార్ కనకదుర్గకు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్డీ జిల్లా నాయకుడు షేక్ ఉమర్ మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడుదారులకు భూ హక్కు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వెంకటరావు, దాస్, రమేష్, చెన్నారావు, సీతారాములు, లక్ష్మీ, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

నంద్యాల గెలుపు పట్ల టీడీపీ నేతల హర్షం

- పలుచోట్ల సంబురాలు

దమ్మపేట: ఏపీ, నంద్యాల శాసనసభ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం పట్ల ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి మెచ్చా నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి వైపే ప్రజలు నిలిచారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలగుదేశం సత్తాచాటుతుందన్నారు. సమావేశంలో నాయుడు చెన్నారావు, కండవల్లి రాజు, కోటగిరి బుచ్చివెంకట్రావు, నాయుడు వీరాస్వామి, సుబ్బారావు ఉన్నారు.

చంద్రుగొండ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థి అధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల సోమవారం చంద్రుగొండలో టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ప్రధాన సెంటర్లోని పార్టీ దిమ్మె వద్ద జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రసూల్, సత్యనారాయణ, లక్ష్మణాచారి, నాగభూషణం, బుజ్జి, చందర్‌రావు, జైతున్ బేగం పాల్గొన్నారు.


స్వీట్లు పంచుకుంటున్న కార్యకర్తలు

ములకలపల్లి: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగు దేశం గెలుపు పట్ల సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, కార్యదర్శి దుర్గా ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తన్నీరు చిన్న పుల్లయ్య, అప్పారావు, చెల్లా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మంత్రి తుమ్మలను పరామర్శించిన పేరాయిగూడెం సర్పంచ్


మంత్రి తుమ్మలతో సర్పంచ్

అశ్వారావుపేట: అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావును పేరాయిగూడెం సర్పంచ్ నార్లపాటి సత్యావతి సోమవారం పరామర్శించారు. హైదరాబాదులోని మంత్రిని ఆయన స్వగృహం కలిసి ఆరోగ్యపరిస్థితని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు ఎన్.రాములు ఉన్నారు.

అటవీశాఖ పరీక్షకు నేటినుంచి ఉచిత శిక్షణ

పాల్వంచ రూరల్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో భర్తీ కానున్న అటవీశాఖ ఆఫీసర్స్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులకు పాల్వంచలోని డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏఆర్. సత్యవతి తెలిపారు. శిక్షణ శిబిరాన్ని మంగళవారం జేసీ రాంకిషన్ ప్రారంభిస్తారని తెలిపారు. నెలరోజులు జరిగే శిబిరంలో కళాశాల అధ్యాపకులు తరగతులు బోధిస్తారని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

20మందిపై బైండోవర్ కేసులు

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 20మంది నిర్వాహకులపై సోమవారం ఎస్ఐ నరేష్ బైండోవర్ కేసులు నమోదు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల దృష్ట్యా బైండోవర్ కేసులు నమోదు చేశామని, తిరిగి బెల్ట్ షాపులు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నియోజకవర్గ వ్యాప్తంగా వర్షం

అశ్వారావుపేట: నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారు జాము నుంచి జల్లులతో వర్షం కురుస్తూనే ఉంది. ఎడతెరపి లేని వర్షంతో కూలీలు, రైతులు వ్యవసాయ పనులు చేసుకోవడానికి వీలులేక ఇళ్ల దగ్గర ఖాళీగా ఉండిపోయారు. దీందో గ్రామాల్లోని రహదారులు చిత్తడి చిత్తడిగా మారాయి.


పేటలో వర్షం కురుస్తున్న దృశ్యం

ఆసుపాకలో వైద్యశిబిరం

అశ్వారావుపేట రూరల్: మండలంలోని ఆసుపాకలో సోమవారం వినాయకపురం ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 64మందికి పరీక్షలు చేయగా నలుగురు జ్వరాలతో బాధపడుతున్నట్లుగా గుర్తించారు. రోగులకు అవసరమైన మందులను అందించారు. శిబిరంలో సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, హెల్త్‌సూపర్‌వైజర్ శ్రీను, హెచ్‌వీ రవి, ఎంటీస్ విజయ్‌రెడ్డి, ఏఎన్‌ఎం కనకదుర్గ, 104 సిబ్బంది మహేశ్, రిజ్వాన్, మధు పాల్గొన్నారు.

గణపయ్యకు ఘన పూజలు

అశ్వారావుపేట/ అశ్వారావుపేట రూ రల్: గ్రామగ్రామాన కొలువుదీరిన గణనాథులు నాలుగో రోజూ సోమవారం భక్తుల నుంచి విశేష పూజలు అందుకున్నారు. పలుచోట్ల వానలోనే అన్నసంతర్పణలు.. నిమజనాలను నిర్వహించారు. యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ మేళతాళల మధ్య నృత్యాలు చేశారు. గుమ్మడివల్లిలో జరిగిన లడ్డూపాటలో గ్రామానికి చెందిన తుమ్మల నాగేశ్వరరావు రూ.25వేలకు, గంగారంలో అల్లూరి వెంకటరామారావు(బుజ్జి) రూ.5వేలకు, రామన్నగూడెంలో రాముడు రూ.2వేలకు లడ్డూలను దక్కించుకున్నారు.

అశ్వారావుపేటలో 40 విగ్రహాలు

అశ్వారావుపేటలో దాదాపు నలభై ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. పదిచోట్ల భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి నిర్వాహకులు రోజూకో రూపంలో అలంకరిస్తున్నారు. లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

ఉసిర్లగూడెంలో ముగ్గుల పోటీలు

అశ్వారావుపేట రూరల్: నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఊసిర్లగూడెంలో ఆదివారం రాత్రి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలను జాగృతి నియోజకవర్గ కన్వీనర్ మైదుకూరి మనోహర్ ప్రకటించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మిండా శ్రీను, చిందిరాల నాగేందరరావు, ఉప్పల రత్నాకర్, నిర్వాహకులు రాజు, ప్రతాప్, విష్ణు పాల్గొన్నారు.

ములకలపల్లి: ములకలపల్లిలోని విజయపురి కాలనీలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడిని మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి వాగులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో రాఘవా చారి, రాగం శ్రీను, ప్రసాద్, సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.


ములకలపల్లిలో యువకుల నృత్యాలు


గుమ్మడివల్లిలో లడ్డూపాట


అశ్వారావుపేటలో పూజలు


ఉసిర్లగూడెంలో ముగ్గుల పోటీలు


ములకలపల్లి, సూరెంపాలెంలో..

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) మిన సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, m_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) H = m_0[B +M] బి) M = m_0[B +H] సి) B = m_0[H +M] డి) B - M = m_0H

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్ సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటీ ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం-------
ఎ) M/p బి) M/ 2p సి) 4M/p డి) 2M/p

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత సి) ససెప్టిబిలిటీ డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) B = (m_0 /4p)(2M/ d^3)
బి) B = (m_0 /2p)(M/ d^3)
సి) B = (m_0 /2p)(2M/ d^3)
డి) B = (m_0 /4p)(M/ d^3)

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్ సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్ సి) హెమటైట్ డి) జోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(m_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) 4p x 10^{-7} బి) 4p x 10^{7} సి) 2p x 10^{-7} డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) H = I + V బి) $H^2 = I^2 + V^2$ సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) 1/ 10^{4} ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) F = (m/4p) (m_1 m_2/r^2)
బి) F = (m_0/4p) (m_1 m_2/r^2)
సి) (4p/m) (m_1 m_2/r^2)
డి) F = m_1 m_2/r^2

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25 x 10^{-4} టెస్లా బి) 0.39 x 10^{-4} టెస్లా సి) 0.29 x 10^{-4} టెస్లా డి) 0.35 x 10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) M = 390 d^3 ఆంపియర్ - మీటర్^{2}
బి) M = 250 d^3 ఆంపియర్ - మీటర్^{2}
సి) M = 210 d^3 ఆంపియర్ - మీటర్^{2}
డి) M = 195 d^3 ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్ సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ. సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్ సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

పర్యావరణంపై కేంద్రానికి నివేదిక అందజేస్తాం

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకా చౌదరి

జిల్లాలో ముగిసిన ఎంపీల బృందం పర్యటన

సారపాక: పర్యావరణ పరిరక్షణకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుందని, దీనిపై పార్లమెంటుకు నివేదిక అందజేస్తామని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ రేణుకా చౌదరి అన్నారు. సోమవారం కమిటీ బృందం సారపాకలోని తాళ్ల గొమ్మూరు సందర్శించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐటీసీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశ్రమల వ్యర్థాలతో నదీ జలాలు కలుషితమవుతున్నాయని, నీటి కాలుష్యం మా దృష్టికి వచ్చిందని ఆమె వివరించారు. తద్వారా చర్మ సంబంధిత వ్యాధులు వ్యాపిస్తున్నామన్నారు. ఈ పర్యటన ద్వారా ప్రైవేటు సంస్థలు సీఎస్ఆర్ నిధులు ఏ విధంగా ఖర్చు చేస్తున్నాయి.., ఇంకా ప్రజల సమస్యలు తెలుస్తున్నాయన్నారు. అడవులు నరకడం వల్ల పర్యావరణ పరిరక్షణ సమతుల్యం దెబ్బతింటోందన్నారు. స్వచ్ఛ పర్యావరణమే భావితరాలకు మనమిచ్చే ఆస్తి అని అన్నారు. తాళ్లగొమ్మూరు ప్రజలు కమిటీకి సమస్యలు విన్నవించారు. స్టాండింగ్ కమిటీ సభ్యుల రెండురోజుల పర్యటన సోమవారంతో ముగిసింది.

తాళ్లగొమ్మూరును సందర్శించిన స్టాండింగ్ కమిటీ

పారిశ్రామిక ప్రాంతానికి ఆనుకొని ఉన్న సారపాక పంచాయతీ పరిధిలోని తాళ్ల గొమ్మూరు గ్రామాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలించింది. గ్రామంలో పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడిన వ్యర్థ నీరు నిల్వ ఉండే ప్రదేశాన్ని, బోరునుంచి వచ్చే నీటిని పరిశీలించారు. ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఆమె తెలిపింది. స్వచ్ఛమైన తాగునీరు ఆ గ్రామానికి అందజేయాలని యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. రేణుకా చౌదరి బస చేసిన అతిథిగృహానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు మీడి యాను అనుమతించలేదు. అలాగే కనీసం సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారిని సైతం లోపలికి అనుమతించక పోవడం పట్ల సర్వత్రా ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. చివరకు ఆ అధికారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆయనతో పాటు మీడియాను అనుమతించారు.

హెవీవాటర్ ప్లాంటు సందర్శన

అశ్వాపురం: సైన్స్, సాంకేతిక, పర్యావరణం అటవీ అనుమతులకు సంబంధించిన తాము అధ్యయనం చేసిన నివేదికలను పార్లమెంటుకు అందజేసి వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రేణుకా చౌదరి వెల్లడించారు. సోమవారం ఆమె నేతృత్వంలోని 15మంది ఎంపీల బృందం హెవీవాటర్‌ప్లాంటును సందర్శించింది. ఈ సందర్భంగా ప్లాంటు పరిపాలన భవనంలో ప్లాంటు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై టెక్నాలజీ పర్యావరణ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో ఆమె కొద్దిసేపు మాట్లాడారు. ప్లాంటుకు సంబంధించి తాము పరిశీలించిన అంశాలను ఇప్పుడే బయటకు తెలియజేయ కూడదని ప్లాంటు డీఏఈలో అంతర్భాగమన్నారు. అనంతరం ప్లాంటులోని సోలార్, క్యాప్టివ్ పవర్ ప్లాంటును సందర్శించారు.

స్టాండింగ్ కమిటీకి ఘనస్వాగతం

సోమవారం హెవీవాటర్ ప్లాంటు సందర్శనకు వచ్చిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి అధికారులు ఘనంగా స్వాగతం పలి కారు. హెవీవాటర్ ప్లాంటు జీఎం జితేంద్ర శ్రీవాస్తవ, హెవీవాటర్ బోర్డు అసోసియేట్ డైరెక్టర్ పార్థివన్‌లు కమిటీకి స్వాగతం పలుకగా సీఐఎస్ఎఫ్ సిబ్బంది నుంచి కమిటీ చైర్మన్ రేణుకా చౌదరి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో హెవీవాటర్ ప్లాంటు డిప్యూటీ జీఎం అరుణ్ బోస్, ఏడీవో నవీన్‌కుమార్, ఎంప్లాయిస్ అసోసియేషన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడవెల్లి కృష్ణలు పాల్గొన్నారు.



తాళ్లగొమ్మూరులో బోరు నీటిని పరిశీలిస్తున్న రేణుక

రామాలయాన్ని దర్శించిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

భద్రాచలం: భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయాన్ని సోమవారం పర్యావరణ స్టాండింగ్ కమిటీ సభ్యుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు వారికి సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అంతకుముందు ఆలయ ప్రాశస్త్యాన్ని అర్చకులు వివరించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న రుష్యమూకం మ్యూజియాన్ని వారు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు రంగసాయి ఆర్కే, బాల సుబ్రహ్మణ్యం, పంకజ్, నానాబాహు ఫల్గుణరావు పటోలే, సీహెచ్ సుక్‌రారీ సింగ్ యాదవ్, విక్రమ్ షిండి, ఎస్కే పాటిల్, ప్రసన్నాచార్య, నామదేవర ప్రసాద్, టీఎన్ పాండే, ఎస్పీ సింగ్ పరిహార్, రాజీవ్ సక్సేనా, హరీష్ కుమార్, బీమ్‌సింగ్‌లు ఉన్నారు.



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీలు



పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తున్న రేణుకా చౌదరి



రామాలయంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు

గ్రానైట్ వ్యాపారుల నిరవధిక దీక్ష విరమణ

- **జీఎస్టీని తగ్గించేందుకు కృషి చేస్తామని బీజేపీ నేతల హామీ**
- **శిబిరాన్ని సందర్శించిన బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్**




నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న గాయత్రి రవి, చిత్రంలో బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్

ఖమ్మం టౌన్: బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎస్ ప్రభాకర్, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు ఇచ్చిన హామీమేరకు మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష నిర్వహిస్తున్న గ్రానైట్ అసోసియేషన్ నేతలు సోమవారం సాయంత్రం దీక్షలు విరమించారు. బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్‌తోపాటు గ్రానైట్ సంస్థల అధినేత వద్దిరాజు రవిచంద్ర గ్రానైట్ అసోసియేషన్ నేతలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కేంద్రప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమలపై విధించిన 28 శాతం జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించాలనే డిమాండ్‌తో గ్రానైట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేముల రవికుమార్, నాయకులు పారా నాగేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, తమ్మినేని వెంకట్రావ్, పాటిబండ్ల యుగంధర్, జొన్నలగడ్డ రవికుమార్, బాలాజీ ప్రసాద్, అశోక్, కఠారి, నజీర్ శనివారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. కాగా సోమవారం సాయంత్రం బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్ ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు గెంటేల విద్యాసాగర్‌లతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించారు. గ్రానైట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి మధుసూదన్‌రావు, నాయకులు పుసు చారి, నరేందర్, బుగ్గవీటి శ్రీధర్, వజినేపల్లి శ్రీనివాసరావు తదితర నేతలతో చర్చలు జరిపారు. వచ్చే నెల తొమ్మిదో తేదీన హైదరాబాద్‌లో జీఎస్టీ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో గ్రానైట్ పరిశ్రమలపై విధించిన జీఎస్టీని తగ్గించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించని పక్షంలో బీజేపీ రాష్ట్రశాఖ పక్షాన తామే దీక్షలు చేపడతామని బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్ హామీనివ్వడంతో గ్రానైట్ వ్యాపారులు ఆమరణ నిరాహార దీక్ష విరమించారు. అంతకుముందు దీక్ష శిబిరాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఎన్‌డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశిరావు సందర్శించి సంఘీభావం తెలిపారు.

తెలుగుతోనే వెలుగు





- భాష ఔన్నత్యానికి 'సంస్కృతి గౌతమి' కృషి
- సాంస్కృతిక పోటీల నిర్వహణ..
- విజేతలకు బహుమతుల అందజేత

పాశ్చాత్య పోకడల్లో భాగంగా నేటితరం మాతృభాషను మరచిపోతోంది. ఇతర భాషలపై మోజుతో తెలుగును చిన్నచూపు చూస్తోంది. చిన్నతనంలోనే తల్లిదండ్రులు కూడా మాతృభాషపై అవగాహన కల్పించకపోవడం కూడా ఇందుకు మరో కారణం. రాబోయే తరంలో మాతృభాషను మరచిపోయే ప్రమాదం ఏర్పడిదంటే అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో మాతృభాష పరిరక్షణకు సంస్కృతులకు సమ్మేళనమైన హెవీవాటర్‌ప్లాంట్ గౌతమీనగర్ కాలనీలో భారజల ఉద్యోగి డాక్టర్ రాం ప్రసాద్ నేతృత్వంలో సంస్కృతి గౌతమి సంస్థను ఏర్పాటుఉ చేశారు. తెలుగు పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్నారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా సంస్థ చేస్తున్న కార్యక్రమాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

\- అశ్వాపురం

భాషపై అనురక్తి

ఆనందం, ఆహ్లాదాల మేళవింపుతో పాటు తెలుగుభాష పట్ల అనురక్తి, సంస్కృతిపై గౌరవం పెంచుతూ ఆదర్శంగా నిలుస్తోంది అశ్వాపురం గౌతమీ సంస్కృతీ. 2010 ఉగాది నాడు సంస్థ ప్రారంభమైంది. భిన్న సంస్కృతులకు నెలవైన గౌతమీనగరంలో సాహిత్య పూదోటను పండిస్తోంది. బాల్యంలోనే సంగీతం పట్ల అభిరుచిని పెంపొందించేందుకు 'గానగోపాలం' నిర్వహిస్తోంది. వేసవిలో మహిళలకు లలిత సంగీత శిబిరాలు, పండుగలు, పర్వదినాల నేపథ్యంలో ప్రత్యేక కార్యక్రమాలు, సహస్ర గళనామార్చనలు, గాన సమ్మేళనాలు, స్వర నీరాజనాలు నిర్వహిస్తూ అలరిస్తోంది.

భాషపై మమకారం

సంస్థ ఆధ్వర్యంలో వివిధ సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రవచనాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు మాతృభాషపై జిజ్ఞాస పెంపొందించేందుకు పద్యాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తూ ప్రశంసా పత్రాలు అందజేస్తున్నారు. ప్రతి ఉగాది రోజున కాలనీలో ప్రముఖ కవులతో అష్టావధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చాగటి కోటేశ్వరరావు, గరికపాటి నర్సింహారావు, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు వంటి కవులను ఆహ్వానించి వారితో అవధానాలు సంగీత కచేరీలు నిర్వహిస్తున్నారు. మాతృభాష ప్రాముఖ్యాన్ని వివరింపజేస్తున్నారు. ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా జరుపుతున్నారు.

అబాలగోపాలం అలరించేలా..

సంక్రాంతి పండుగ సమయంలో మహిళలకు ముగ్గులు, పిండివంటల పోటీలు నిర్వహిస్తున్నారు. మన వేషధారపై కూడా పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తుండటం గమనార్హం. గతంలో పోటీల్లో పదుల సంఖ్యల్లో పాల్గొనగా.. ఇప్పుడా సంఖ్య వందలకు చేరుకుంటోందని నిర్వాహకులు అంటున్నారు. శ్రీకృష్ణాష్టమి సమయంలో చిన్నారుల చేత కృష్ణుడి వేషధారణలు వేయిస్తున్నారు. ఉట్టు కొట్టిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించేలా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు.



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సంస్కృతి గౌతమి నిర్వాహకులు

తాటాకుల మీద రాసిన వేమన పద్యాలను తెలుగు భాష గొప్పతనాన్ని గుర్తించిన బ్రౌన్ అనే మహాశయుడు సేకరించి.. పుస్తకాలుగా ముద్రించి భావితరాలకు అందించారు. కొన్ని మత గ్రంధాలు, నిఘంటువులను తెలుగులోకి అనువదించి బ్రౌన్ తెలుగు భాష సేవలో తరించారు. గిడుగు రామ్మూర్తి కూడా తెలుగు భాష ఔన్నత్యానికి ఎనలేని కృషి చేశారు. ఆయన చేసిన సేవలకు గుర్తుకు తెలుగు భాష దినోత్సవం నిర్వహిస్తున్నారు.

తెలుగు భాష ఔన్నత్యానికే: నిర్వాహకులు

ప్రస్తుతం సమాజం నూతన పోకడలు పోతోంది. ఇందులో భాగంగా మాతృభాష దకనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా పాఠశాల విద్య తర్వాత అధిక మార్కుల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు మాతృభాషను వదిలివేసి సంస్కృతం వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా తెలుగు భాష కనుమరుగవుతోంది. దీనిపై మేల్కొలిపేందుకు సంస్కృత గౌతమీ స్థాపించాం. మా వంతు మాతృభాష పరిరక్షణకు కృషి చేస్తున్నామని సంస్థ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

మాతృభాషతోనే విజ్ఞానం, వికాసం

- భారజల కర్మాగార ఉద్యోగుల మనోగతం

అశ్వాపురం: మాతృభాషతోనే విజ్ఞానం, వికాసం కలుగుతాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్ల నేర్చుకోవడం అనివార్యమైంది. నష్ట తీవ్రతను గుర్తించని ప్రభుత్వాలు ఆంగ్లానికే పెద్దపీట వేస్తున్నాయి. ఆ పద్ధతి మంచిది కాదంటున్నారు అశ్వాపురంలోని భారజల కేంద్ర ఉద్యోగులు. దేశంలోని వివిధ ప్రాంతాల వ్యక్తులు ఇక్కడ ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాష పరిరక్షణకు ఎలాంటి కృషి చేస్తే బాగుంటుంది? దాని వల్ల భవిష్యత్ తరాలకు ఎలాంటి ఉపయోగాలు ఒనగూరుతాయి? వంటి విషయాలపై వారు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

విద్యాస్థాయి నుంచే అవగాహన కల్పించాలి

ఎస్సీ సాహు, ఒడిశా



మాతృభాషపై విద్యాస్థాయి నుంచే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. మేం మా భాషలోనే ఒడియాలోనే విద్యాబుద్ధులు నేర్పించుకొంటాం. ప్రభుత్వ నిబంధనలు కూడా అలానే ఉన్నాయి. ఉద్యోగ రీత్యా వివిధ ప్రదేశాలకు వెళుతుండటంతో ఆయా భాషలను కూడా నేర్చుకుంటున్నాం. నేను తెలుగును అనర్గళంగా మాట్లాడగలను.

ఇతోదికంగా నిధులు మంజూరు చేయాలి

లోకేంద్ర సింగ్, ఉత్తరప్రదేశ్



నా విద్యాభ్యాసం మొత్తం మాతృభాష హిందీ లోనే కొనసాగింది. ఆంగ్లంపై మోజుతో కొందరు మాతృభాషలను పక్కన పెడుతున్నారు. ఇది మంచి పద్ధతికాదు. మాతృభాషల పరిరక్షణకు సాహితీవేత్తలు కృషి చేయాలి. ప్రభుత్వాలు కూడా ఇతోదికంగా నిధులు మంజూరు చేయాలి.

మాతృభాషపై మమకారం ఎక్కువ

ఎస్వీ సుబ్బారావు, కర్ణాటక



మాతృభాష(కన్నడం)పై నాకు మమకారం ఎక్కువ. మాతృభాషా వికాసంతోనే సమాజాభివృద్ధి, దేశాభివృద్ధి జరగుతుంటుంది. కన్నడ సీమలో మాతృభాష మమకారం ఎక్కువ. సాహితీ సంస్థలు కూడా ఇందుకు కృషి చేస్తుంటాయి. పోటీ పరీక్షలు తెలుగులో నిర్వహించాలి.

సదస్సులు, సమావేశాలు నిర్వహించాలి

అనిల్ మర్కర్, మహారాష్ట్ర



మాతృభాషాభివృద్ధికి సదస్సులు, సమావేశాలు నిర్వహించాలి. భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి. మాతృభాషతో వ్యక్తిత్వం పెంపొందుతుంది. మాతృభాష అంటే అమ్మభాష. దానిని నిర్లక్ష్యం చేయొద్దు.

ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

కె.సోమయ్య, తెలంగాణ



మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. దేశ భాషలందు తెలుగు లెస్స కవి మాటలను నిజం చేయాలి. భావి తరాలకు మాతృ భాష ఔన్నత్యాన్ని వివరించాలి. మాతృబాషపై మమకారంతోనే మన సంస్కృతి సంప్రదాయాలు నిలబడతాయి.


తెలుగుపై నిర్లక్ష్యం

- ఆంగ్లంపైనే విద్యార్థుల మోజు.. తల్లిదండ్రులదీ అదే బాట
- పది వార్షిక పరీక్షలో మాతృభాషలో అనుత్తీర్ణులవుతున్న తీరు
- ఏటేటా పెరుగుతున్న సంఖ్య: భాషాపండితుల ఆందోళన

జూలూరుపాడు: దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు వెలుగెత్తి చాటారు. తెలుగు జాతి మనది నిండుగ వెలుగు జాతి మనది అంటూ సినీ కవి సినారె భాష ఔన్నత్యాన్ని వివరించారు. అటువంటి తెలుగు భాష నేడు నిరాదరణకు గురవుతోంది. ఆంగ్లంపై మోజులో నలిగిపోతోంది. ప్రభుత్వాలు కూడా ఆంగ్ల మాధ్యమ పాఠశాలల ఏర్పాటుపై మొగ్గ చూపుతుండటం గమనార్హం. ఏటా 'పది' వార్షిక పరీక్షల్లో విద్యార్థులు తెలుగులో అనుత్తీర్ణులవుతున్న తీరు కలవరపరుస్తోంది.

తెలుగు భాషను కాపాడుకోవాలి

జి.వెంకట్, ఎంఈవో



తెలుగు భాషకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ప్రపంచీకరణ వల్ల తెలుగు భాషకు రోజు రోజుకు ప్రాధాన్యత తగ్గిపోతోంది. అంతరించిపోతున్న తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

ఆంగ్లంపై మోజు ఎందుకు

నాగేశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయుడు, బేతాళపాడు



ప్రభుత్వ విధానాలు ఆంగ్ల భాష ప్రాముఖ్యాన్ని పెంపొందించేలా ఉన్నాయి. ఫలితంగా తెలుగు భాష ప్రాధాన్యం తగ్గుతోంది, విచ్చలవిడిగా ఆంగ్ల భాష పాఠశాలల ఏర్పాటుకు అనుమతులివ్వడం వల్ల మాతృభాష నిర్వీర్యం అవుతోంది.

సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణత	అనుత్తీర్ణత(తెలుగు)
2014	33,911	30,193	1009
2015	34,706	26,956	623
2016	34,706	26,956	102
2017(భద్రాద్రి)	34,444	29,898	474

బాధాకరం

ఎండీ.అబ్దుల్‌కరీం



ఎంతో ప్రాముఖ్యత ఉన్న తెలుగు భాష నేడు నిరాదరణకు గురి కావడం బాధాకరం. ఎంతో మంది మహానుభావులు తెలుగు భాష పరిరక్షణకు పాటు పడినప్పటికీ సమాజంలో సంభవించిన మార్పులతో ఆంగ్లానికి ఆదరణకు ఎక్కువవుతోంది.

తెలుగు నేర్పిస్తున్నాం

దొడ్డపనేని వెంకటేశ్వరరావు, బేబీ, అమెరికా



ఏ దేశమేగినా.. ఎందుకాలగిడినా పొగడరా నీ తల్లి భూమి భారతని అనే కవి రచించిన ఈ గేయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలి. మన తెలుగు తియ్యదనాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దు. అమెరికాలో ఉన్న మా కొడుకు, అల్లుడు, కూతురు పిల్లలకు తెలుగు భాషను నేర్పిస్తున్నాం. భాష ఔన్నత్యాన్ని వివరిస్తున్నాం.

తెలుగు గొప్ప భాష

తానా అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి



ఎల్లలు లేని తెలుగే ఎప్పటికీ వెలుగు. అమెరికాలో తెలుగు భాషను పరిరక్షణ కోసం తానా ఆధ్వర్యంలో విశేష కృషి చేస్తున్నాము. తెలుగు ఆన్‌లైన్ డిక్షనరీని తానా ఆధ్వర్యంలో రూపొందించాం. తెలుగు పరిరక్షణ కోసం భారతదేశంలోని తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఓ బహుత్తర కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. అమెరికాలోని తెలుగు వారి పిల్లలు తెలుగు పట్ల ఇష్టం కలిగేలా పాఠశాల అనే కార్యక్రమం ద్వారా చేస్తున్నాం. తెలుగు భాషకు విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పేరిట తానా ఆధ్వర్యంలో రెండేళ్ల కోసారి భారతదేశంలో తెలుగు పట్ల విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డును ఇస్తున్నాం.

తెలుగు భాషపై ప్రేమను వీడం

బి.సువర్ణరాజు, నార్వే ప్రవాస భారతీయుడు



ఉద్యోగ రీత్యా కుటుంబంతో కలిసి నార్వేలో ఉంటున్నాం. మాకు తెలుగుభాషపై ఉన్న ప్రేమతో ఇంట్లో మా పిల్లలు ఇరువురికి తెలుగు భాష నేర్పుతున్నాము. స్థానిక భాష అయిన నార్వేతో పాటు తెలుగులోను వారు మాట్లాడుతున్నారు. భవిష్యత్తులో సైతం తెలుగు భాషను మరింతగా నేర్చుకునేలా వారిని ప్రోత్సహిస్తాం. మన సంస్కృతి, సంప్రదాయాలను సైతం వారికి అర్థమయ్యే రీతిలో వివరిస్తాం. దేశాంతరాలు దాటినా భాషపై ఉన్న మమకారాన్ని ఎప్పటికీ వీడం



ఆటాడుకుందాం...రా..!

- నేడు జాతీయ క్రీడా దినోత్సవం ● హాకీ విజార్డ్ ధ్యాన్‌చంద్ జయంతి

ఖమ్మం స్పోర్ట్స్: ఆటలు ఆరోగ్యానికి ఎంతో మంచివి. క్రీడలు భవితను బంగారు మయం చేస్తాయి. మైదానాలు ఆధునిక దేవాలయాలు. పుస్తకాలు మస్తక జ్ఞానాన్ని పెంచితే ఆటలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయి. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లలో పిల్లలు ఆప్ గేమ్‌లతో కాలం గడుపుతున్నారు. వారిని క్రీడా మైదానాలకు మరల్చాల్సిన సమయం ఆసన్నమైంది. లేకుంటే జవసత్వాలు లేని, యవ్వనంలోనే వృద్ధాప్యం దాపురించిన పనికిరాని తరం వచ్చే ప్రమాదముంది. పిల్లలు బాగా చదువుకోవాలని, ర్యాంకుల పట్టికలో ముందుండాలని తల్లిదండ్రులు ఎంతో తపన పడుతుంటారు. పిల్లలకు ఏమాత్రం తీరిక లేకుండా విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తుంటారు. తమపిల్లలు ఎంతసేపు డాక్టర్లు, ఇంజనీర్లుగా చూడాలనే కోరిక ప్రతీ పేరెంట్‌లోనూ అమితంగా ఉంటుంది. తల్లిదండ్రులు వారిపిల్లలను క్రీడల్లో ప్రోత్సహించకపోవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో అరకొరగానే విజయాలు సాధిస్తున్నాం. ఇటీవల జరిగిన రియో ఒలింపిక్స్‌లో 125 కోట్ల జనాభా ఉన్న దేశం కేవలం రెండుపతకాలు సాధించి మన క్రీడల పరిస్థితిని ఎలా ఉందో కళ్లకు కట్టినట్టుగా చూశాం.

నూతన విధానాలు రావాలి

ప్రభుత్వాలు క్రీడల్లో నూతన విధానాలు తీసుకురావాలి. అప్పుడే ప్రపంచ దృష్టిలో మనంపడతాం. పిల్లలకు క్రీడలపట్ల ఆసక్తి ఉన్నా తల్లిదండ్రులు మొగ్గలోనే తుంచి వారికి చదువే చివరి ఆప్షన్‌గా ఇస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆటగాళ్ల పిల్లలే కొంతమేర క్రీడపట్ల ఆసక్తి చూపుతున్నారన్న భావన ఉంది.

ఆట తిండిపెడుతుంది..

పిల్లలు క్రికెట్టు, వాలీబాల్, కబడ్డీ ఆడుతుంటే ఆట ఏమనా తిండిపెడుతుందా అని తల్లిదండ్రులు కన్నెర్ర చేసేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆటలు ఆడి ప్రతిభ చూపి విజయంసాధించిన క్రీడాకారులకు ఆ ఆటే అన్నం పెడుతుందనడంలో సందేహంలేదని చెప్పవచ్చు.

జిల్లాలో క్రీడల పరిస్థితి అంతంతే..!

జిల్లాలో క్రీడాకారులకు కొదువ లేకున్నా.. పరతకాల వేటలో వెనుకంజలో ఉన్నారు. ఒకరిద్దరు తప్ప మిగతవారు ప్రతిభ చూపలేకపోతున్నారు. కారణాలు విశ్లేషించుకుంటే ప్రతిభ గల క్రీడాకారులు పైరవీకారుల వల్ల పైస్థాయికి పోలేకపోతున్నారు. క్రీడల నిర్వాహణలో లోపాలు, క్రీడాసామగ్రి అందుబాటులో లేకపోవడం, తదితర కారణాల వల్ల విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపలేకపోతున్నారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులు క్రీడల పట్ల అవగాహన పెంచుకునేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని వారంలో ఒకరోజు క్రీడలకు తప్పనిసరిగా ఆడించాలనే నిబంధన తీసకురావలని సీనియర్ క్రీడాకారులు కోరుతున్నారు. వారికి క్రీడలు ఆడే సమయంలో ప్రత్యేకంగా స్పోర్ట్స్ డ్రస్‌ను ఏర్పాటుచేస్తే విద్యార్థులు క్రీడలపట్ల మక్కువ పెంచుకునే అవకావం ఉంటుందని క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు.

ఆటలపై ఆసక్తి కల్పించాలి

నాగప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు, గోళ్లపాడు, ఖమ్మం రూరల్



చిన్నతనంలోనే ఆటలపై ఆసక్తి కల్పించాలి. పాఠశాలల్లో ప్రతీ విద్యార్థి ఏదో ఒక ఆట ఆడేవిధంగా ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేయాలి. జనాభాలో ప్రథమ స్థానం కోసం పోటీ పడుతున్న మన దేశంలో లెక్కకు మిక్కిలి ప్రతిభావంతులు ఉన్నారు. వారిని గుర్తించి మైదానంలోకి దించితే ఒలింపిక్స్‌లో అగ్రశ్రేణిలో రాణించడం కష్టమేమీకాదు.

పోస్టులు భర్తీచేయాలి

జి.శోభన్, వ్యాయామ ఉపాధ్యాయుడు, ఏన్కూరు



ప్రభుత్వాలు క్రీడల నిర్వాహణలో సంస్కరలణలు తీసుకు రావాలి. సర్వశిక్ష అభియాన్ కింద ఉన్న పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీచేయాలి. క్రీడల నిర్వహణకు పాఠశాలలకు నిధులు ఇవ్వాలి. విద్యార్థులు పోటీలకు వెళ్లేందుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలి. ఇరు జిల్లాల్లో 40 పాఠశాలల్లో పీఈటీలు లేరు. మైదానాల్లో పిల్లలే ఆసక్తితో సొంతంగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

ప్రోత్సహిస్తే ప్రతీ ఇంట్లోను సింధూ, సైనా

వీర రాఘవులు, ఖోఖో అసోసిసేషన్ కార్యదర్శి, ఖమ్మం



తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే ప్రతీ ఇంట్లోను క్రీడాకారులు తయారవుతారు. మార్కులు, క్లాసులో ర్యాంకుకు ఇచ్చే ప్రాధాన్యం ఆటలకు కూడా ఇస్తే పిల్లల భవిత బంగారుమయం అవుతుంది. స్వతహాగా చిన్నారులు ఆటలు ఆడాలని అనుకుంటారు. వారిని ప్రోత్సహిస్తే మట్టిలో మాణిక్యాల్లా వెలుగుతారు.

పల్లె క్రీడాకారులకు ప్రోత్సహమేదీ..?

- దాతలు, తల్లిదండ్రుల ప్రొత్సాహంతోనే నెట్టుకొస్తున్న ఆటగాళ్లు

కొణిజర్ల: పల్లెల్లో అనేక మంది ఆణిముత్యాలు క్రీడల్లో రాణిస్తున్నారు. పాఠశాలల స్థాయిలో జాతీయస్థాయి వరకు వెళ్లిన గ్రామీణ క్రీడాకారులు ఉన్నారు. గ్రామీణస్థాయిలో క్రీడావసతులపై ప్రభుత్వాలు దృష్టిసారించకపోవడంతో వారు వెలుగులోకి రావడం లేదు. మండలస్థాయి పాఠశాలల క్రీడలు నిర్వహించాలన్నా దాతల వైపు ఎదురుచూడాల్సిన దుస్థితి. కొన్ని పాఠశాలలకు క్రీడాస్థలం కూడా లేదు. విద్యార్థులకు ఆడాలని ఉన్నా ఆడుకోలేని పరిస్థితి. పాఠశాలల స్థాయి, మండల, జోనల్‌స్థాయి క్రీడలు నిర్వహించాలంటే దాతలపై ఆదారపడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గాని కరుణించే దాతలు గాని ఇస్తేగాని క్రీడలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో చాలా మందికి క్రీడల్లో పాల్గొనాలనే ఆశ ఉంది. ప్రొకబడ్డీ, క్రికెట్ వంటి పోటీలను టీవీలకు అతుక్కుపోయి చూస్తున్నారు. అదే క్రీడాస్ఫూర్తిని చూపాలని యువత అనుకుంటారు. వారికి మాత్రం గ్రామాల్లో క్రీడలను నిర్వహించే వారు కరవయ్యారు.

ప్రత్యేక క్రీడానిధులు కేటాయిస్తే బాగుంటుంది: పీడీ దొండపాటి



ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా క్రీడా నిధులను కెటాయిస్తే బాగుంటుందని కొణిజర్ల పీడీ దొండపాటి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. తను కొణిజర్ల పాఠశాల నుంచి విద్యార్థులను జూడో, కరాటే, కబడ్డీ పోటీలకు జాతియ స్థాయి వరకు తీసుకవెళ్లారు. జాతియస్థాయి వరకు వెళ్లిన విద్యార్థులంతా కూడ నిరుపేదలే. పాఠశాలలకు క్రీడలకు సంబంధించి నిధులను ప్రత్యేకంగా ఇవ్వాలని కోరుతున్నారు.

అటవీశాఖ పరీక్షకు నేటినుంచి ఉచిత శిక్షణ

పాల్వంచ రూరల్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో భర్తీ కానున్న అటవీశాఖ ఆఫీసర్స్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులకు స్థానిక డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏఆర్. సత్యవతి తెలిపారు. ఈ ఉచిత శిక్షణ శిబిరం 29 నుంచి ప్రారంభమౌతోందన్నారు. ఈ ఉచిత శిక్షణ తరగతులను జేసీ రాంకిషన్ ప్రారంభిస్తారని తెలిపారు. నెలరోజుల పాటు సాగే ఈ శిబిరంలో కళాశాల అధ్యాపకులు తరగతులు బోధిస్తారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు

కొత్తగూడెం అర్బన్: పట్టణంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం ఎనమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సయ్యద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం పరిధిలోని విద్యానగర్ కాలనీ నర్కొండకర్‌నగర్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, చుంచుపల్లి తండా, రామవరం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు తమ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: ఆనందోబ్రహ్మ
- మహేశ్వరి: అర్జున్‌రెడ్డి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్ధన్ 8008553195
మంగళవారం డ్యూటీ డాక్టర్
మాలతీక్రిష్టిన

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 27న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 3న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)		క్యాబేజీ	35
టమోట	50	ఉల్లిగడ్డలు	35
పచ్చిమిర్చి	30	(రైతుబజారు)	
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	30	చామగడ్డ	50
కాకరకాయ	30	అలుగడ్డ	20
బోడకాకర	120	క్యారెట్	70
బీరకాయ	25	తెల్లవంకాయ	40
దొండకాయ	20	తోటకూర	3
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	15	చుక్కకూర	3
సొరకాయ	15	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

భువన్ సర్వే.. నత్తనడక

- లక్ష్యం 45 రోజులు
- రెండు నెలలైనా పూర్తి కాని వైనం
- సిబ్బంది కొరత సమస్య



పాల్వంచ టౌన్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన భువన్ సర్వే నత్తనడకన సాగుతోంది. మునిసిపాలిటీ పరిధిలోని భవనాలను శాటిలైట్ సిగ్నల్స్ ద్వారా సర్వేచేసి వాటి వివరాలను, ఆ ప్రాంత పరిసరాలను సమగ్రంగా సెల్‌ఫోన్ ఫోటోతో చేపట్టే ఈ సర్వే ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగపడనుంది. దీంతో పాటు అవకతవకలు లేని కచ్చితమైన సమాచారం మునిసిపల్ రికార్డుల్లో నిక్షిప్తమవుతుంది. ఈ ఉద్దేశ్యంతో ప్రారంభించిన భువన్ సర్వే పాల్వంచ మునిసిపాలిటీలో జూన్ 23న అప్పటి కమిషనర్ రాజిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వం నెల 15రోజుల్లో సర్వే పూర్తిచేయాలని ఆదేశించింది. రెండు నెలలు పూర్తయినప్పటికీ నేటికీ 65శాతం సర్వే మాత్రమే పూర్తయింది. మునిసిపాలిటీ పరిధిలో సుమారు 17వేలకు పైగా గృహాలున్నాయి. వీటిల్లో సుమారు 10వేల భవనాల సర్వే పూర్తయింది. ఇంకా సుమారు ఏడు వేల గృహాల సర్వే జరగాల్సి ఉంది. సర్వే జాప్యానికి పలు కారణాలు అవరోధంగా మారాయి. ప్రారంభంలో సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం, ఈ పనుల్లో ఉన్న సిబ్బందికి మధ్యమధ్యలో ఇతర పనులు కేటాయించడం, సిబ్బంది కొరత, మధ్యలో సిగ్నల్స్ అందక టెక్నికల్ సమస్యలు ఏర్పడడం కారణాలుగా కనిపిస్తున్నాయి. వీటిని అధిగమిస్తేనే సర్వే పూర్తయ్యే పరిస్థితులున్నాయి. ఈ విషయమై ఆర్వో ప్రకాష్ స్పందిస్తూ అన్ని మునిపాలిటీల్లోనూ సర్వే ఇదే రీతిన సాగుతోందన్నారు. ప్రభుత్వం గడువు విధించినప్పటికీ ప్రారంభంలో పలు టెక్నికల్ కారణాలతో చురుగ్గా సర్వే చేయలేకపోయామని, సిబ్బంది కొరత కూడా ఒక కారణమన్నారు. ఇప్పుడు సర్వేపై సిబ్బంది పూర్తి అవగాహన వచ్చిందని, ఇతర పనుల కేటాయింపు లేకపోతే మరో రెండు నెలల్లోపు సర్వే పూర్తిచేస్తామన్నారు.



పాల్వంచ మునిసిపాలిటీ భవనం

కేజీబీవీ సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన ఉద్యోగులు

కొత్తగూడెం అర్బన్: కస్తూర్బా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో 'కవితక్కా... మా గోడు వినక్కా' అని కేజీబీవి సిబ్బంది నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ రాందాస్, జిల్లా అధ్యక్షుడు బి. రాజు మాట్లాడారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సమానంగా పనిచేస్తున్న కేజీబీవీ పాఠశాల సిబ్బందికి సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు చెల్లిస్తున్న జీతాలతోపాటు అన్ని అలవెన్సులు చెల్లించాలని, వేసవి సెలవుల్లో పని చేస్తున్న వారికి ఆ రోజులకు జీతాలు ఇవ్వాలని కోరారు. జోరున వర్షంలో కలెక్టరేట్‌కు వెళ్లి వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి. వరలక్ష్మి, వెంకటేశ్వర్లు, ఎన్. కృష్ణ, ఎం. వెంకటేశ్వర్లు, బి. కిషోర్‌సింగ్, ఆర్.రామకృష్ణం రాజు, జి. నాగేశ్వరరావు, వి. ఉషారాణి, రామ కోటేశ్వరమ్మ, బి. జయప్రద, పద్మ, క్రాంతికుమారి, ఎం.జ్యోతి, బి. దేవి తదితరులు పాల్గొన్నారు.



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

డంపింగ్ యార్డును తరలించాలి

- జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మునిసిపాలిటీ ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న మసీదు కమిటీ సభ్యులు

కొత్తగూడెం టౌన్: రామవరం పొలిమేరలోని కబరస్థాన్ (శ్మశానవాటిక) సమీపంలో ఉన్న చెత్త డంపింగ్ యార్డును తొలగించాలని రామవరం జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. రామవరానికి చెందిన పలు ముస్లిం కుటుంబాలు మునిపాలిటీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రీవెన్స్‌డే సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాంకిషన్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కబరస్థాన్ సమీపంలో చెత్త డంపింగ్ యార్డు ఉండటం వల్ల మృతుల బంధువులు ఇబ్బందులు పడుతున్నారని, రహదారి కమ్ముకుని పోయి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. 33 వార్డుల చెత్తను ఒకే చోట డంప్ చేయడంతో గాలి దుమారాలకు చెత్త మొత్తం గృహాలపైకి వస్తూ అసౌకర్యం కలుగుతోందని వాపోయారు. అధికారులు స్పందించి డంపింగ్ యార్డును తొలగించాలని, కబరస్థాన్‌లో వసతులుకల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు హనీపుద్దీన్, అబీద్, ముస్తఫా, ఫహీం ఖాన్, అక్బర్, షమీయుద్దీన్, రసూల్, ఖయ్యూం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు గుంతలమయం

- కిన్నెరసానిలో అధ్వానంగా రహదారులు
- అడుగడుగునా గుంతలు
- పర్యాటకులకు ఇబ్బందులు



ముఖద్వారం వద్ద అధ్వానంగా రోడ్డు

పాల్వంచ రూరల్: కిన్నెరసాని పర్యాటక కేంద్రంలోని రోడ్లు గుంతలమయంగా మారాయి. ఇటీవల వర్షాలతో నీరు నిలిచి అధ్వానమయ్యాయి. నడిచి వెళ్ళలేని పరిస్థితులున్నాయి. ఆదాయం ఉన్నప్పటికీ రోడ్ల మరమ్మతులను అధికారులు పట్టించుకోవడం లేదు. పర్యాటక కేంద్రం ప్రధాన ముఖద్వారం నుంచి జింకల పార్కు, బోటు షికారు ప్రదేశాలకు వెళ్లే రహదారుల్లో పాదచారులు నడవలేని విధంగా ఉన్నాయి. వర్షాలకు నీళ్ళు నిలవడంతో వాహనాలు సైతం గుంతల్లో నిలిచి పోతున్నాయి. కేంద్రం బాగోగులు చూస్తున్న వన్యమృగ సంరక్షణ శాఖకు నెలకురూ.4లక్షల మేరకు ఆదాయం వస్తోంది.ఇటీవల నెమళ్ళ పార్కు, బాతుల కోలాన్, బోటు షికారు ఏర్పాటు చేయడంతో పర్యాటకులు సంఖ్య పెరిగింది. అయినా పర్యాటకులకు వసతులు సమకూరలేదు. రహదారులను మరమ్మతులు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.



పర్యాటక కేంద్రం రహదారి ఇలా..

ఇంటినెంబర్లు కేటాయించాలని వినతి

పాల్వంచ టౌన్: మునిసిపాలిటీ పరిధిలోనెంబర్లు లేని ఇళ్లకు తక్షణమే నెంబర్లు ఇవ్వాలని, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయించాలని సీపీఐ పట్టణ మండల కార్యదర్శులు కొమ్మవరపు ఆదాం, వీసంశెట్టి పూర్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మునిసిపాలిటీ కమిషనర్ భాస్కర్‌గౌడ్‌కు సీపీఐ బృందం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రియదర్శిని కాలనీ వాసులు అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నప్పటికి మరుగుదొడ్లు లేవన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని కాలనీ ప్రజలు ఉప్పుగండ్ల వాణి, ఉమా, శ్రీలక్ష్మి, విజయ, రోహిణి, లీలా, ప్రభాకర్, శ్రీరాములు, రామయ్య, గంగమ్మ, ఉమారాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


పాల్వంచ: నటరాజ్ సెంటర్లో ఎంపీ పూజలు


పాల్వంచ: దమ్మపేట సెంటర్లో వనమా


కొత్తగూడెం: గణేష్‌బస్తీలో పాల్గొన్న మహిళలు


కొత్తగూడెం: చిన్నబజారులో అన్నదానం

విఘ్నేశ్వరుడికి విశేష పూజలు

● మండపాల్లో కోలాహలం ● మహిళల ప్రత్యేక పూజలు ● దర్శించుకున్న ప్రముఖులు

కొత్తగూడెం సాంస్కృతికం: గణపతి నవరాత్రి మహోత్సవాలు కొత్తగూడెంలో ఘనంగా కొనసాగుతున్నాయి. మండపాల్లో భక్తులు తీరొక్క నైవేద్యాలను లంబోదరుడికి సమర్పించి భక్తిని చాటుకుంటున్నారు. కొత్తగూడెం చిన్నబజారు ఉత్సవ మండపంలో ప్రతి రోజూ సుమారు వెయ్యి మందికి అన్నదానం నిర్వహిస్తున్నారు. నవరాత్రుల వరకు దీన్ని కొనసాగిస్తామని నిర్వాహక కమిటీ సభ్యులు మేకల నర్సింహారావు, పులి రాజశేఖర్ తెలిపారు. విజయ విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో స్వామి మూషిక గణపతిగా దర్శనమిచ్చారు. ఈ అలంకరణలో స్వామి వారిని దర్శించుకుంటే మనుషుల్లోని అహంకారాన్ని, అజ్ఞానాన్ని వీడి ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దబడుతారని భక్తుల విశ్వాసం. అనంతరం వల్లభ లక్ష్మిగణపతి కల్యాణాన్ని నిర్వహించారు. పూజల్లో భాగంగా ఉదయం గణనాథుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

పాల్వంచ టౌన్: పట్టణంలోని పలు కూడళ్లలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో వినాయక చవితి పూజలు వేడుకలా సాగుతున్నాయి. శనివారం రాత్రి ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు వేర్వేరుగా పలు మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. దమ్మపేట సెంటర్‌లో కనగాల అనంత రాములు, అంబేద్కర్ సెంటర్‌లో చింతా వెంకటరావు , కేఎస్‌పీ రోడ్, పాల్వంచ యూత్ నెలకొల్పిన మండపాలు, నటరాజ్ సెంటర్ పరుచూరి వెంకటేశ్వరరావు, శాస్త్రీ రోడ్డులోని వర్తక సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపాల్లో చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులతోపాటు టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, కిలారు నాగేశ్వరరావు, దొప్పలపుడి సురేష్‌బాబు, కే. శివారెడ్డి, జాలె జానకిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, నిర్వాహణ కమిటీలు కే. ఆదాం, చింత నాగరాజు, పి. నరహరి, పరుచూరి వెంకటేశ్వరరావు, వంకాయలపాటి మురళీ, వెంకటేశ్వరరావు, వర్తక సంఘం అధ్యక్షులు పి. కృష్ణ, కన్వీనర్ చలువాది ప్రకాష్, కార్యదర్శి జేవీ. కృష్ణారెడ్డి, కొప్పారపు చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ గ్రామాలలో మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాధునికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.జూలూరుపాడు, వెంగన్నపాలెం, గుండెపుడి, కాకర్ల, పాపకొల్లు తదితర గ్రామాలలో గణపయ్యకు సోమవారం విశేష పూజలు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జూలూరుపాడులోని ఉన్నత పాఠశాల సమీపంలో సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.


పాల్వంచ: మండపంలో ఎమ్మెల్యే జలగం పూజలు


పాల్వంచ: కాంట్రాక్టర్స్ కాలనీలో..


పాల్వంచ: వ్రతాల్లో పాల్గొన్న మహిళలు


జూలూరుపాడు: కుంకుమపూజల్లో మహిళలు

వినాయకమండపాల్లో ఎమ్మెల్యే పూజలు

పాల్వంచ: కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు పాల్వంచలోని వినాయక మండపాల్లో సోమవారం రాత్రి జరిగిన పూజల్లో పాల్గొన్నారు. పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లో టీడీపీ నాయకులు కనగాల అనంతరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. మార్కెట్ ఏరియాలోని వర్తకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపానికి హాజరయిన ఎమ్మెల్యేకు ఉత్సవ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ దీపాల చేసిన తాత్కాలిక మండపం లోనూ ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కిలారు నాగేశ్వరావు, దొప్పలపూడి సురేష్‌బాబు, కొమ్మవరపు ఆదాం, శ్రీపాద సత్యనారాయణ, చలువాది ప్రకాష్, నల్లమల సత్యం, పెద్దబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉద్యోగభద్రత కల్పించాలని వినతి

జూలూరుపాడు: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని తహసీల్దార్ జక్కని స్వర్ణకు సాక్షర భారత్ సమన్వయకర్తలు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త బి.లక్మా మాట్లాడారు. తాము ఎన్నో ఏళ్లుగా సమన్వయకర్తలుగా పని చేస్తున్నా ప్రభుత్వం అరకొరగా వేతనాలు అందిస్తూ వెట్టిచాకిరి చేయిస్తోందన్నారు. నెలలు తరబడి వేతనాలు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌ఆర్‌పీ పాలసీని అమలు చేసి ఏఈసీ కేంద్రాలను గ్రంథాలయాలుగా మార్చాలని కోరారు. మండల సమన్వయకర్తలకు నెలకు రూ.25 వేల చొప్పున, గ్రామ సమన్వయకర్తలకు రూ.12 వేల చొప్పున వేతనాలంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు డి.రవి, మోహన్‌రావు, రేణుకా, గణిత, రమాదేవి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

యాదవసంఘం ప్రధానకార్యదర్శిగా చిన్నసాంబయ్య



కేటీపీఎస్(పాల్వంచ): అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేటీపీఎస్ వోఅండ్ఎంలో ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్న కుక్కల చిన్న సాంబయ్య ఎన్నికయ్యారు. సంఘం జిల్లా కమిటీలో వివిధ హోదాల్లో పనిచేసిన సాంబయ్య కేటీపీఎస్‌లో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (1535) కార్మిక సంఘంలో కేటీపీఎస్ కాంప్లెక్స్ నాయకుడి గానూ కొనసాగుతున్నారు. ఇటీవల మండల పరిధిలోని పెద్దమ్మతల్లి ఆలయ ఫంక్షన్ హాల్ ఆవరణలో నిర్వహించిన జిల్లా మహాసభలో సాంబయ్య పేరును ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షుడుగా పాల్వంచకు చెందిన అల్లాడి పుల్లారావు పేరును ప్రకటించారు. తమకు పదవులు ఇచ్చిన జిల్లా, రాష్ట్ర నాయకులు మచ్చా శ్రీనివాసరావు, మేకల మల్లిబాబు, డి. రాజేశ్వరావు, వల్లపు యాకయ్య, గంటా సత్యం, ఎం శ్రీను, గురవయ్య, సీతారాములకు ఎన్నికైన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మునిసిపల్ కార్మికసంఘాల జేఏసీ సమ్మె నోటీసు

● నేడు, రేపు కార్మికుల సమ్మె

పాల్వంచ టౌన్: మునిసిపల్ కార్మిక సంఘాల జేఏసీ రెండు రోజుల టోకెన్ సమ్మెకు సిద్ధమైంది. పలు డిమాండ్ల పరిష్కారం కోరుతూ 29, 30 తేదీల్లో సమ్మెనోటీసును సోమవారం మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌గౌడ్‌కు జేఏసీ నాయకులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా తమకు కూడ వేతనాలు పెంచాలని, జీవో 14 ను అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులందర్ని క్రమబద్ధీకరించాలని తదితర ఎనిమిది డిమాండ్లతో వినతిని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, కొమ్మవరపు ఆదాం, జీ. నగేష్, పూర్ణ చందర్‌రావు, రాంచందర్, సీఐటీయూ నాయకులు కొండపల్లి శ్రీధర్, గూడెపూరి రాజు, మునిసిపల్ వర్కర్స్ ఎఐటీయూసీ అనుబంధ అధ్యక్ష, కార్యదర్శులు నారపోగు రామయ్య, గంగపురి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి: సీపీఐ

కొత్తగూడెం టౌన్: వేతనాల పెంపు, క్రమబద్ధీకరణ సమస్య పరిష్కారం కోసం 29, 30 తేదీల్లో జరిగే 48గంటల టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాష పిలుపునిచ్చారు. సమ్మె ప్రచారంలో భాగంగా కార్మికుల మస్టర్ అడ్డా వద్ద సోమవారం ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అక్కడి కార్మికుల వేతనాలు పెంచిన ప్రభుత్వం జిల్లాలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను విస్మరించి వివక్షత చూపారన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు


మునిసిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న జేఏసీ నాయకులు

మునిసిపాలిటీ 'పారిశుధ్య విభాగం' సమాచారం

1. కమిషనర్ రవిబాబు(ఫిర్యాదుల కోసం) 9849905883
2. మేనేజర్ నూరల్‌నజీబ్ (ఫిర్యాదు కోసం) 7702007775
3. రవీందర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ 9666104016
4. శ్రీనివాస్ (1 నుంచి 12 వార్డులు) 9849667031
5. అంజాద్ (13 నుంచి 24 వార్డులు) 9290769614

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - ఆనందో బ్రహ్మ
లలిత్ కళామందిర్ - జయ జానకి నాయక
శ్రీ సీతారామ - అర్జున్‌రెడ్డి

అక్రమ పంపు కనెక్షన్లపై కొరడా

● తొలగిస్తున్న మునిసిపల్ అధికారులు



అక్రమ కనెక్షన్‌ను తొలగిస్తున్న మునిసిపల్ సిబ్బంది

ఇల్లెందుటౌన్: ఇల్లెందు మునిసిపాలిటీ పరిధిలో ఉన్న అక్రమ పంపు కనెక్షన్లపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. పట్టణంలో ఉన్న సుమారు రెండు వేల పైచిలు అక్రమ పంపు కనెక్షన్లను తొలగింపు కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఇటీవల క్రమబద్ధీకరణ కోసం గడువు ఇచ్చినప్పటికీ కేవలం 10 నుంచి 15 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. దీంతో ఆగ్రహం చెందిన అధికారులు అక్రమ కనెక్షన్లను తొలగిస్తున్నారు. ఇటీవల అక్రమ కనెక్షన్లను క్రమబద్ధీకరించుకునేందుకు మునిసిపల్ అధికారులు, పాలకవర్గం ఇచ్చిన గడువు ఇచ్చినప్పటికీ స్పందన కరువైంది.

నోటీసుల జారీ

గత సోమవారం సాయంత్రం వరకు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు చేయాలని లేని ఎడల అక్రమ కనెక్షన్‌లను తొలగిస్తామని మునిసిపల్ అధికారులు నోటీసులు జారీ చేసి మైక్ ప్రచారం చేసినప్పటికీ అంతగా స్పందన లేకపోయింది. వివిధ వార్డుల్లో ఉన్న అక్రమ పంపు కనెక్షన్లు పెద్దఎత్తున ఉన్నట్లు మునిసిపల్ అధికారులు గుర్తించి నోటీసులు జారీ చేశారు.

కౌన్సిల్‌లో పన్నుల రేటు నిర్ణయం

ఇటీవల మునిసిపల్ కౌన్సిల్‌లో పంపు కనెక్షన్ల క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేకంగా తీర్మానం చేసి ఫీజులను రూపొందించారు. కమర్షియల్ కనెక్షన్‌కు రూ. 10,200, 3/4 సైజుగల పంపుకు 19,200 పంపు పేరు మార్పిడి కోసం 225, కమర్షియల్ కనెక్షన్ 1/2 సైజుగల పంపుకు 22,600, అదే విధంగా బీపీఎల్ పంపు కనెక్షన్‌కు రూ. 4700 చొప్పున రేట్లు నిర్ణయించారు. వారం రోజులుగా పట్టణంలో ఆటోద్వారా మైక్‌తో విస్తృత ప్రచారం చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో సోమవారం 1, 2వ వార్డుల్లో ఉన్న సుమారు 20 పంపు కనెక్షన్లను తొలగించారు. ఇప్పటికైనా పంపు కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలని లేని పక్షంలో తొలగిస్తామని మునిసిపల్ అధికారులు పేర్కొంటున్నారు.

భోజన నాణ్యతను పరిశీలించిన జీఎం



భోజనాన్ని పరిశీలిస్తున్న జీఎం

ఇల్లెందుటౌన్: మధ్యాహ్నభోజన నాణ్యతను సోమవారం ఇల్లెందు ఏరియా సింగరేణి జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలోని సింగరేణి హైస్కూల్‌లో మధ్యాహ్నభోజన పథకాన్ని జీఎం తనిఖీ చేశారు. హైస్కూల్, ప్రైమరి సెక్షన్లలో భోజనం నాణ్యత, సమస్యలపై జీఎం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. నిరంతరం భోజన ఏర్పాట్లపై నిఘా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ జీఎం కూడా ఈ విధంగా తనిఖీ చేయలేదు. దీంతో ఈ విషయం చర్చనీయాంశమైంది.

టీఎంజేఏసీ జిల్లా కార్యదర్శిగా శ్యాం



నియామక పత్రం అందిస్తున్న పిడమర్తి రవి

ఇల్లెందురూరల్: తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇల్లెందు పట్టణానికి చెందిన మేకల శ్యాంను నియమించారు. ఈ మేరకు ఎస్సీ కార్పోరేషన్ చైర్మెన్ టీఎంజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి నియామక పత్రాన్ని మేకల శ్యాంకు అందించారు. ఈ సందర్భంగా మేకల శ్యాం మాట్లాడుతూ మాదిగల సమస్యలపై ఉద్యమిస్తామని, ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలంతా సంఘటితం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టిన నంద్యాల ఓటర్లు

టీడీపీ నాయకులు కుమారస్వామి, వంశీ

ఇల్లెందురూరల్: ఏపీలో తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి నంద్యాల ప్రజలు ఓటేసి అఖండ మెజారిటీతో అభ్యర్థిని గెలిపించారని టీడీపీ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి మారేపల్లి కుమారస్వామి అన్నారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఇల్లెందుటౌన్: నంద్యాల ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టారని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ముద్రగడ వంశీ పేర్కొన్నారు. సోమవారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన అభివృద్ధివైపే ఓటర్లు మొగ్గుచూపారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపట్ల ఆంధ్రా ప్రజలు సానుకూలంగా ఉన్నారనే దానికి నిదర్శనంగా నంద్యాల ఎన్నికలు అద్దం పట్టాయని పేర్కొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి

● విద్యార్థి జేఏసీ డిమాండ్



మాట్లాడుతున్న నాయకులు

ఇల్లెందురూరల్: సుదిమళ్ల గిరిజన గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రత్నాకర్‌పై చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ నేతలు హరికృష్ణ, పృథ్వీ, హరీష్, సాంబా డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందులో విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. కళాశాలలో విద్యా సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన విద్యార్థి సంఘం నాయకులపై ప్రిన్సిపాల్ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపించారు. గత కొన్నేళ్లుగా కళాశాలలో జరుగుతున్న అక్రమాలను విద్యార్థుల ద్వారా తెలుసుకునేందుకు వెళ్లిన ప్రజా సంఘం నాయకుల పట్ల ప్రిన్సిపాల్ రత్నాకర్ దుర్భాషలాడాడని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను మరిచి, కళాశాలలో తన ఇష్టానురాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సాగర్, నరేందర్, మౌనిక, శ్రీకాంత్, అభిమన్యూ పాల్గొన్నారు.

'సాక్షరభారత్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి'



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

ఇల్లెందురూరల్: వయోజన విద్యాశాఖలో పనిచేస్తున్న సాక్షరభారత్ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సాక్షరభారత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌లు, ఎంపీడీవో కనకదుర్గలకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ గంగాధరణి రవి, వీరస్వామి, రేణుక, రాజు, స్వాతి, కృష్ణకుమారి, రుక్మాదేవి, మాధవి, సుజాత, భవాని, సారమ్మ పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

ఇల్లెందుటౌన్: విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు ఆలేటి కిరణ్ ఎస్ఏ. నబీలు పిలుపునిచ్చారు. సోమవారం బషీర్ బాగ్ విద్యుత్ అమరులైన సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలాస్వామిల స్మారక సభ ఇల్లెందులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రపంచీకరణలో భాగంగా విద్యుత్ చార్జీలను పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురిచేశాడని వాపోయారు. కార్యక్రమంలో నాయకులు తాళ్ళూరి కృష్ణ, మోహన్‌రావు, భిక్షపతి, వీరయ్య, సర్వయ్య, ఖాదర్ పాల్గొన్నారు.

నేడు ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

ఇల్లెందుటౌన్: ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసినవారికి మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎం. రవిబాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. గతంలో, ప్రస్తుతం రుణాల కోసం దరఖాస్తులు చేసిన వారంతా హాజరుకావాలన్నారు.

నేటినుంచి మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె

ఇల్లెందుటౌన్: నేటి నుంచి జరిగే మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. సోమవారం జరిగిన సమావేశంలో జేఏసీ నాయకులు దేవరకొండ శంకర్, యాకూబ్‌షావలీ, టీ. కృష్ణ మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులు తమ డిమాండ్‌ల సాధనకు వారం క్రితమే సమ్మె నోటీస్ ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. దీంతో టోకెన్ సమ్మెకు పూనుకుంటున్నట్లు తెలిపారు. 29, 30 తేదీల్లో జరిగే సమ్మెలో మునిసిపాలిటీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఇఫ్టూ నాయకులు సారంగపాణి పాల్గొన్నారు.

'డైలీ వేజ్ వర్కర్లను తొలగించొద్దు'



డీడీ రామ్మూర్తితో మాట్లాడుతున్న నాయకులు

ఇల్లెందురూరల్: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను తొలగించొద్దని కోరుతూ సోమవారం ఐటీడీఏ డీడీ రామ్మూర్తికి బీజేపీ ఆధ్వర్యంలో డైలీ వేజ్ వర్కర్లు (వంట కుక్‌లు) వినతి పత్రం అందించారు. 15ఏళ్లగా ఇల్లెందు ప్రాంతంలో పనిచేస్తున్న ఆదివాసీ మహిళల జీవనోపాధిని దెబ్బతీయొద్దని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఈసం నర్సింహారావు, వర్కర్లు స్వరూపా, పద్మ, సరోజిని, రమణమ్మ, అంజమ్మ, వెంకటమ్మ, శైలజ, విజయ, సుధ, దీపా తదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్‌బెడ్‌కు పశువుల తరలింపు



ఫిల్టర్‌బెడ్‌లో పశువులు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని వివిధ రహదారులపై తిరుగుతూ ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న పశువులను మునిసిపల్ సిబ్బంది అధికారుల ఆదేశాల మేరకు ఫిల్టర్‌బెడ్‌కు తరలిస్తున్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న బందెలదొడ్డి నిరుపయోగంగా ఉండటంతో పశువులను ఫిల్టర్‌బెడ్‌లో తాత్కాలికంగా ఉంచారు. అయితే ఇల్లెందు పట్టణంలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా నిరంతరం పశువులు రోడ్లపైనే తిష్టవేస్తుంటాయి. దీంతో వచ్చిపోయే వాహనాలకు అడ్డుగా మారుతున్నాయి. ఇటీవల అనేక మంది వాహనదారులు పశువులు అడ్డురావడంతో కిందపడిపోయి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో పశువులు రహదారులపై తిష్టవేయడంపై కథనాలు వెలవడటంతో మునిసిపల్ అధికారులు రోడ్లపై ఉన్న పశువులను ఫిల్టర్‌బెడ్‌కు తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా రహదారులపై పశువులను వదలడం సరికాదంటూ యజమానులు తమ పశువులను కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ రవిబాబు పేర్కొన్నారు. పశువుల గురించి కార్యాలయంలో సంప్రదించాలని లేని ఎడల గోశాలకు తరలిస్తామని తెలిపారు.

యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గుగ్గిళ్ల



యాదగిరి

ఇల్లెందుటౌన్: అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉద్యోగుల విభాగం అధ్యక్షుడిగా ఇల్లెందుకు చెందిన గుగ్గిళ్ల యాదగిరి ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఈసందర్భంగా గుగ్గిళ్ళ యాదగిరి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు వెల్లడించారు. యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కరెంట్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా పెరుగు కోటేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శిగా మేకల నగేష్, యాదవులను నియమించారు.